


www.aksharamtelugudaily.com

# సుఘ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 6 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 47 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నగరంలో పలు చోట్ల వర్షం..



## అప్పు పుట్టడం లేదు.. బ్యాంకర్లు

# దొంగల్లా చూస్తున్నారు

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే 5 (అక్షరం న్యూస్):**
ఉద్యోగ సంఘాలు ఇక సమరమే అంటున్నాయి.. ఎవరి మీద మీ సమరం..? తెలంగాణ ప్రజలపైనా ఉద్యోగ సంఘాలు సమరం చేస్తాయా అని ప్రశ్నించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. హైదరాబాద్‌లో జీ అవార్డులు 2025 ఫంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?.. ఎందుకు మీ సమరం%ొ% గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? అంటూ ఆర్టీసీ కార్మికులను ఆయన సూటిగా ప్రశ్నించారు.
రాష్ట్రం ఆర్థికంగా ఏమాత్రం బాగాలేదని, తెలంగాణకు అప్పు పుట్టడం లేదని అన్నారు. రాష్ట్రానికి అప్పు ఇవ్వడానికి ఎవరూ ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు కోసం ప్రభుత్వ అధికారులు బ్యాంకర్లను కలవడానికి వెళితే దొంగలను చూసినట్లు చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
మనవాళ్లు ఎవరైనా ఢిల్లీకి వెళితే కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదని, తెలంగాణ ప్రతినిధులను చెప్పులు కూడా ఎత్తుకు వెళతారేమో అన్నట్లుగా చూస్తున్నారని




## కులగణన, ఎస్సీ వర్గీకరణ.. టీకాంగ్రెస్

# విజయాలు

### టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్




**హైదరాబాద్, మే 5 (అక్షరం న్యూస్):**
కులగణన, ఎస్సీ వర్గీకరణ రెండూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాధించిన గొప్ప విజయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఒత్తిడి వల్లే జనగణనతో పాటు కులగణన చేపడతామంటూ కేంద్రం ప్రకటించిందని చెప్పారు. గాంధీభవన్‌లో మహేశ్‌గౌడ్‌ను కలిసిన గౌడ సంఘం నేతలు.. ఖమ్మంలో గౌడసంఘం భవన నిర్మాణానికి నిధులివ్వాలని కోరారు.
మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించి.. నిధులు ఇప్పిస్తానంటూ మహేశ్‌గౌడ్ హామీనిచ్చారు. తాను గౌడ్‌గా పుట్టినందుకు గర్విస్తున్నానని.. రాజకీయంగా గౌడ్‌లు ఎదగాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) తలపెట్టిన మన్మోహన్‌సింగ్ ఫెలోషిప్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మహేశ్‌గౌడ్ ఆవిష్కరించారు. కులగణన,

ఎస్సీ వర్గీకరణ రెండూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సాధించిన గొప్ప విజయాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ఒత్తిడి వల్లే జనగణనతో పాటు కులగణన చేపడతామంటూ కేంద్రం ప్రకటించిందని చెప్పారు. గాంధీభవన్‌లో మహేశ్‌గౌడ్‌ను కలిసిన గౌడ సంఘం నేతలు.. ఖమ్మంలో గౌడసంఘం భవన నిర్మాణానికి నిధులివ్వాలని కోరారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌తో చర్చించి.. నిధులు ఇప్పిస్తానంటూ మహేశ్‌గౌడ్ హామీనిచ్చారు. తాను గౌడ్‌గా పుట్టినందుకు గర్విస్తున్నానని.. రాజకీయంగా గౌడ్‌లు ఎదగాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన వ్యాఖ్యానించారు. కాగా, ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) తలపెట్టిన మన్మోహన్‌సింగ్ ఫెలోషిప్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మహేశ్‌గౌడ్ ఆవిష్కరించారు.

# పారాహుషార్

- పౌరుల భద్రత సన్నద్ధతపై రేపు మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు
- వైమానిక దాడి సైరన్లు మోగగానే సేఫ్ జోన్‌కెళ్లడం
- దాడి జరిగినప్పుడు స్వీయ రక్షణకు సిద్ధమవడం
- మాక్ డ్రిల్‌లో అవగాహన కల్పించే అంశాలివే..
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండగా ఉంటాం
- ప్రధాని మోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్



న్యూఢిల్లీ, మే 5:
పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. పౌరుల భద్రత సన్నద్ధతపై బుధవారం మాక్ డ్రిల్స్ నిర్వహించాలని కేంద్ర హోం శాఖ.. రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. డ్రిల్స్‌లో భాగంగా చేపట్టాల్సిన చర్యలను వివరించింది. వైమానిక దాడులు జరిగినప్పుడు అప్రమత్తం చేసే సైరన్లు మోగగానే ప్రజలు ఏం చేయాలన్నది ఈ డ్రిల్‌లో వివరిస్తారు. శత్రుదేశం దాడి చేసినపుడు తమను తాము ఎలా రక్షించుకోవాలో సామాన్య పౌరులకు, ప్రత్యేకంగా విద్యార్థులకు ఇందులో చెబుతారు. ఆకాశ మార్గాన విదేశీ నిఘాను తప్పించుకోవడానికి హఠాత్తుగా లైట్లు ఆపేసినా, తగ్గించినా.. భయపడకుండా, కంగారు పడకుండా తమ పని తాము చేసుకోవడం నేర్పిస్తారు.
%రక్షణపరంగా ముఖ్యమైన పరిశ్రమలను, భవనాలను శత్రు దేశాలు గుర్తుపట్టకుండా మాయోపాయాలు చేయడం ఇందులో భాగమే. దాడి జరిగినపుడు కంగారు

## రోడ్లు బాగుంటేనే ..

# దేశం అభివృద్ధి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ
- అమృత్ సరోవర్ పథకానికి తెలంగాణ సహకరించాలి
- ఎలక్ట్రికల్ వెహికల్స్‌తో కాలుష్య నివారణ
- అందుకే ప్రోత్సహిస్తున్నాం
- మేడారం, భద్రాద్రి, బాసరలకు జాతీయ రహదారితో అనుసంధానం
- తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం




కాగజ్‌నగర్,: రహదారులు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో మహారాష్ట్ర సరిహద్దులో రూ.3,526 కోట్లతో నిర్మించిన 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ రోడ్డు, పలు అభివృద్ధి పనులు, కొత్త వంతెనల నిర్మాణం, రహదారుల విస్తరణకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే నాలుగు అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు.

రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచుతాం

రాష్ట్రాల మధ్య అనుసందానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును చేపట్టామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు

## మిస్ వరల్డ్ పోటీలతో పెరగనున్న హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్

### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మే 5 (అక్షరం న్యూస్):**
మిస్ వరల్డ్ 2025 పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను కోరారు. హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న పోటీలు నెల రోజులు సాగనున్నాయన్నారు..ప్రభుత్వం స్పాన్సర్ చేస్తున్న ఈ ప్రతిష్టాత్మక పోటీల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.



## మోదీతో రాహుల్ భేటీ

- సైన్యం సన్నద్ధతపై ప్రస్తావన
- సీబీఐ చీఫ్ ఎంపికపై చర్చలు

న్యూఢిల్లీ, మే 5: ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు,



# అప్పు పుట్టడం లేదు.. బ్యాంకర్లు దొంగల్లా చూస్తున్నారు

పేర్కొన్నారు.ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వంపై సమరం అని ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతున్నారని, కానీ ఎవరిపై చేస్తున్నారని ప్రశ్నించారు.

ప్రభుత్వం అంటే తాము ఒక్కరమే కాదని, అందరూ కుటుంబ సభ్యులే అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ప్రజలే తమకూ ఉద్యోగాలు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఉద్యోగ సంఘాల నాయకులు తమ యుద్ధం ప్రజల మీద చేయాలనుకుంటున్నారా అని నిలదీశారు. రాజకీయ నాయకుల చేతుల్లో పావులుగా మారవద్దని హితవు పలికారు.

."అప్పు పుడితే నేను కూడా ఏదో ఒకటి తెచ్చి ఇచ్చేవాడిని. కానీ అప్పు పుట్టడం లేదు. ఎవరూ బజారులో నమ్మడం లేదు. స్వీయ నియంత్రణనే దీనికి పరిష్కారం. ఉన్నంతలో గౌరవంగా సంసారాన్ని నడిపితే మనల్ని బజారులో ఎవరైనా నమ్ముతారు. వీధికెక్కి రచ్చ చేసుకుంటే కుటుంబం పరువు బజారులో పడినట్లు మన పరిస్థితి అలాగే ఉంటుంది. ఉద్యోగ సంఘ నాయకులు దీనిని ఆలోచించాలి. ఉద్యోగ సంఘ నాయకులారా, రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం. పరువును బజారున పడేస్తామంటే కుటుంబ పెద్దగా వద్దు అని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

"ధరలు పెంచకుండా కొత్త కోరికలు నెరవేరవు

సంక్షేమ పథకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ధరలు పెంచితేనే పథకాలు అమలు చేయడానికి వీలవుతుందని అన్నారు. ధరలు పెంచకుండా, ఇప్పుడు ఉన్న పథకాలు ఆపకుండా కొత్త కోరికలు నెరవేర్చడం కుదరదని ఉద్యోగ సంఘాల నాయకుల డిమాండును ఉద్దేశించి అన్నారు.తనను కోసినా ఈ రాష్ట్రానికి రూ. 18,500 కోట్ల కంటే ఎక్కువ ఆదాయం లేదని అన్నారు. ఖర్చులకు మాత్రం రూ. 22,500 కోట్లు అవసరమని చెప్పారు. ఇప్పుడు ఏ పథకం ఆపాలో చెప్పాలని ప్రశ్నించారు. విద్యుత్ సబ్సిడీని తీసేద్దామా లేక ఇంకేం చేద్దామని నిలదీశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ధర్నాలు, దీక్షలు చేస్తే ఉన్న ప్రభుత్వ వ్యవస్థ కుప్పకూలిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థికంగా మరింత దివాళా రాష్ట్రంగా మారిపోతామని అన్నారు.

తెలంగాణలో పోలీసులు నూటికి నూరు శాతం శాంతి భద్రతలు కాపాడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షిస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని ఆయన అభివర్ణించారు. విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండ గలుగుతున్నామన్నారు.

పోలీస్ శాఖకు ప్రశంసలు

ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నామని స్పష్టం చేశారు.విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్లు.. అడిషనల్ ఎస్పీ,ఎస్పీ కుటుంబాలకు రూ.కోటిన్నర నగదు అందిస్తున్నామని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన సోదాహరణగా వివరించారు.

పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. వారికి మంచి భవిష్యత్ అందించే బాధ్యత మాదని ఆయన స్పష్టం చేశారు.డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు.

మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. నేరం జరిగినప్పుడే కాదు..నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత సైతం పోలీసులపై ఉందని చెప్పారు

# నగరంలో పలు చోట్ల వర్షం..

హైదరాబద్ : నగరంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది. పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్ ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. కాగా, ఈ రోజు నుంచి మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది.

# మిస్ వరల్డ్ పోటీలతో పెరగనున్న హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్

కాగా, హైదరాబాద్ లో ఈనెల 10 నుంచి ప్రారంభం కానున్న మిస్ వరల్డ్-2025 ఏర్పాట్లపై కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అధికారులతో నేడు ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం, అతిథులు బస చేసే హోటల్, కార్యక్రమాలు జరిగే చోట కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను స్పష్టం చేశారు. తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని, నగరంలో పెండింగ్ లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# మోదీతో రాహుల్ భేటీ

సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు తెలిసింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగింది. సీబీఐ చీఫ్‌ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ ఎంపిక చేయాల్సి ఉంది. దాంతో రాహుల్‌తో పాటు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాలయానికి వచ్చారు. ప్రస్తుత సీబీఐ చీఫ్ ప్రవీణ్ సూద్ ఈ నెలలో పదవీ విరమణ చేయాల్సి ఉంది.

# రోడ్లు బాగుంటేనే .. దేశం అభివృద్ధి

నిర్మిస్తున్నాం జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టామన్నారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మించనున్నామన్నారు. నాగ్పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుందని చెప్పారు. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తామన్నారు. జగిత్యాల-కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతామన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టామని చెప్పారు. . కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్ సీఎన్ని వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు పెరగాలన్నారు.

అమృత్ సరోవర్ పథకానికి తెలంగాణ సహకరించాలి
అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలను పెంచుతున్నామని ఈ పథకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని గడ్కరీ కోరారు. రాష్ట్రంలో నీటి సరస్సులను గుర్తిస్తే అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని, ఈ జిల్లాకు ఎక్కువ సార్లు రావడానికి నేను ఇష్టపడతానన్నారు. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నామనిజొజిలా పాస్ టన్నెల్ వంటి క్లిష్టమైన నిర్మాణాలను చేపట్టామన్నారు. తెలంగాణలోనూ పలు జిల్లాల్లో జాతీయ రహదారులు నిర్మిస్తున్నామని హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినట్టు చెప్పారు.

ప్రతీపేదవాడికి సంక్షేమ పథకం
ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వెనకబడిన జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాల కోసం పని చేస్తున్నామన్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్ జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నామని, పెట్రోల్ వాహనాలకు బదులుగా ఈవీ, సీఎన్జీ వాహనాలు ఇంకా పెరగాలన్నారు. దేశంలో నీళ్ల కొరత లేదని నీటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలం అవుతున్నామన్నారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టులను కేంద్రం చేపట్టిందన్నారు. పోలవరం నుంచి వృథాగా సముద్రంలోకి నీళ్లు వదులుకుంటున్నామన్నారు.

జాతీయ రహదారి వస్తరణతో ప్రమాదాల నివారణ : మంత్రి కిషన్ రెడ్డి
కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ "జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయని అన్నారు. రోడ్డు. రైల్వే విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం అంకితభావంతో పనిచేస్తోందని అన్నారు. దేశవ్యాప్తంగా ఏడు టెక్స్ టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కిందని, రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నామని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశామని, ఆదిలాబాద్ డిఫెన్స్ ఎయిర్పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోందని అన్నారు. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కేంద్ర అందజేస్తోందని కిషన్ రెడ్డి అన్నారు.

చొరవ తీసుకోవాలి : మంత్రి సీతక్క
ఎలాంటి వివక్ష లేకుండా రోడ్ల అనుసంధానం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు కేటాయించాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. అటవీ అనుమతులు లేకపోవడంతో చాలా అటవీ ప్రాంత పల్లెలకు రోడ్ల కనెక్టివిటీలో జాప్యం జరుగుతోందని, అందువల్ల వీటికి త్వరగా అనుమతులు వచ్చేలా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చొరవ తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

మంత్రి కోమటిరెడ్డి భోళా మనిషి : కేంద్ర మంత్రి సంజయ్
మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఓ భోళా మనిషి అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. బహిరంగ సభలో కేంద్ర బండి సంజయ్ మాట్లాడుతూ.. ఒకప్పుడు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అంటేనే వెనుకబడిన ప్రాంతంగా ఉండేదని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక జిల్లా రూపురేఖలు పూర్తిగా మారుతున్నాయని అన్నారు. రోడ్ల అభివృద్ధి పనుల కోసం తెలంగాణ నుంచి ఏ ఎంపీ అయినా.. పార్టీలతో సంబంధం లేకుండా మంత్రి నితిన్ గడ్కరీ దగ్గరికి వెళితే క్షణాల్లో పని అవుతుందని అన్నారు. తన మనసులో ఎలాంటి విద్వేషాలు ఉండవని.. ఏది ఉన్నా ఓపెన్‌గా చెప్పే మనస్తత్వమని అన్నారు

# ఇద్దరు పిల్లల ఉసురు తీసి.. ఉరేసుకొని!

**గొంతు నులిమి పిల్లల్ని చంపి, తానూ ఆత్మహత్య చేసుకున్న తండ్రి**
**ఇంట్లోంచి దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారమిచ్చిన స్థానికులు**
**భార్య గొడవపడి వెళ్లిపోవడంతో దారుణం**
**10 పేజీల సూసైడ్ నోట్ స్వాధీనం**
**సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో ఘటన**



కొండాపూర్, మే 5 : భార్యాభర్తల మధ్య గొడవలు అభంశుభం తెలియని వారి బిడ్డల ప్రాణాలను బలిగొన్నాయి. దంపతులు తరచూ మాటామాటా అనుకుంటుండటం, భార్య అలిగి ఇంట్లోంచి వెళ్లిపోవడంతో ఆ భర్త దారుణానికి ఒడిగట్టాడు. తన కూతురు, కుమారుడిని గొంతునులిమి చంపేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలో ఈ ఘటన వెలుగుచూసింది. మృతదేహాలు కుళ్లిపోయిన స్థితిలో లభించడంతో నాలుగురోజుల క్రితం ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నారు. సీఐ వెంకటేశ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. మండలంలోని గారకుర్తి గ్రామానికి చెందిన బాయికాడి సుభాష్(45) సదాశిపేట మండలం ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు.

సంగారెడ్డి మునిసిపాలిటీ ఎంఆర్ఎఫ్ కాలనీలో భార్య మంజుల, ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నాడు. సుభాష్, మంజుల మధ్య మనస్పర్థలు పెరిగాయి. భర్త తీరు నచ్చక మంజుల ఇంటి నుంచి వెళ్లిపోయింది. మనస్తాపం చెందిన సుభాష్.. ఇంట్లోనే కుమారుడు ఆర్యన్(13), కూతురు ఆరాధ్య(5)ను గొంతు పిసికి చంపాడు. అనంతరం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లోంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు సోమవారం పోలీసులకు సమాచారమిచ్చారు. వారొచ్చి ఇంటి తలుపులు బద్దలుకొట్టి లోపల చూసేసరికి పిల్లలు ఆర్యన్, ఆరాధ్య, సుభాష్ మృతదేహాలు కనిపించాయి. సుభాష్ రాసిన పది పేజీల సూసైడ్‌నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# పారాహుషార్

లేకుండా జనాన్ని తప్పించడంపై రిహార్సల్స్ చేస్తారు. కాగా.. పహల్గాం ఉగ్రదాడిపై దర్యాప్తులో రష్యా, చైనా జోక్యం కోరుతున్న పాకిస్థాన్‌కు.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ షాక్ ఇచ్చారు! ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అన్నివిధాలా అండగా ఉంటామని భారత ప్రధాని మోదీకి ఆయన హామీ ఇచ్చారు. భారత విదేశాంగ వ్యవహారాల శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. సోమవారం మోదీకి ఫోన్ చేసి మాట్లాడిన పుతిన్.. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారని, ఈ దాడిలో అమాయకుల ప్రాణాలు పోవడం పట్ల ఆవేదన వెలిబుచ్చారని పేర్కొన్నారు. ఈ దాడుల వెనుక సూత్రధారులను ఎట్టిపరిస్థితుల్లోనూ చట్టం ముందు నిలబెట్టాలని పుతిన్ అభిప్రాయపడినట్టు ఆయన తెలిపారు. మరోవైపు.. వార్షిక ద్వైపాక్షిక భేటీ నిమిత్తం భారత్‌కు రావాలని మోదీ ఆహ్వానించగా, పుతిన్ అందుకు అంగీకరించారని క్రెమ్లిన్ వర్గాలు తెలిపాయి. అయితే, చైనా మాత్రం తాను ఎప్పటిలా పాక్‌పక్షమేనని మరోసారి నిరూపించుకుంది. దక్షిణాసియాలో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు తాము ఎప్పుడూ పాక్‌కు మద్దతు ఇస్తామని ఇస్లామాబాద్‌లో చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్ తెలిపారు.

సోమవారం ఆయన పాక్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీతో భేటీ అయ్యారు. మరోవైపు.. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ ప్రధాని నరేంద్ర మోదీని సోమవారం కలిసి మాట్లాడారు. సాయుధ దళాల యుద్ధ సన్నద్ధతపై ఆయన ప్రధానికి వివరాలు వెల్లడించినట్లు సమాచారం. కాగా.. జమ్ముకశ్మీర్‌లోని జైళ్లపై ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందంటూ నిఘా వర్గాలు ఇచ్చిన సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మరీ ముఖ్యంగా హైప్రొఫైల్ ఉగ్రవాదులు, వారికి సహకరించే స్లీపర్ సెల్ సభ్యులు ఉండే శ్రీనగర్ సెంట్రల్ జైల్, జమ్ములోని కోట్ బల్వాల్ జైల్ వంటివాటిపై దాడులు జరిగే ప్రమాదం ఎక్కువని సమాచారం అందడంతో భద్రత కట్టుదిట్టం చేశారు. మరోవైపు.. పూంఛ్‌లో భారీ దాడికి ఉగ్రవాదులు పన్నిన కుట్రను భద్రతాదళాలు భగ్నం చేశాయి. దాడి కోసం సిద్ధం చేసిన ఐదు ఐఈడీలను, వైర్‌లెస్ సెట్లను స్వాధీనం చేసుకున్నాయి.

పహల్గాం దాడి వెనుక పాక్ హస్తం ఉన్న నేపథ్యంలో ఆ దేశానికి బుద్ధి చెప్పడానికి సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించిన భారత్.. దాయాది దేశాన్ని ఎండగట్టే చర్యలను వేగవంతం చేసింది. అందులో భాగంగా కశ్మీర్‌లోని రెండు ప్రధాన హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల (సలాల్, బాగ్లిహార్) నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు రిజర్వాయర్ ఫ్లషింగ్ ప్రక్రియ చేపట్టింది. అంటే జలాశయాల అడుగున పేరుకుపోయిన పూడికను అధిక నీటి ప్రవాహంతో దిగువకు తోసివేయడం. నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈ ప్రక్రియను కిందటివారమే నిర్వహించింది. దీంతోపాటు.. నత్తనడకన సాగుతున్న/నిలిచిపోయిన ఆరు ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు సర్కారు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. దీనికి సంబంధించి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ సహా పలు శాఖల మంత్రులు, సీనియర్ అధికారులతో ఈ వారమే కీలక భేటీ నిర్వహించనున్నట్టు తెలిసింది. ఈ ఆరు ప్రాజెక్టులూ పూర్తి అయిపోతే జమ్ముకశ్మీర్‌లో 10 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. మరింత సాగు, తాగు నీరు అందుబాటులోకి వస్తుంది. మరోవైపు.. పాకిస్థాన్‌కు ఆర్థిక సాయాన్ని నిలిపివేయాలంటూ ఆసియన్ డెవల్‌పమెంట్ బ్యాంక్‌కు భారత్ విజ్ఞప్తి చేసినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ బ్యాంకు 58వ వార్షిక సమావేశంలో పాల్గొనేందుకు ఇటలీకి వెళ్లిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. ఈ అంశాన్ని ఏడీబీ చీఫ్ మసాటో దృష్టికి తీసుకెళ్లినట్టు ఆ వర్గాలు వెల్లడించాయి.

# బాలికలు విద్యావంతులైతేనే సమాజంలో మార్పు..

## దామోదర రాజనర్సింహ

సంగారెడ్డి, మే 5 : బాలికలు విద్యావంతులైతేనే సమాజంలో మార్పు వస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో సీఎస్ఆర్ నిధుల నుంచి తోషిబా కంపెనీ ద్వారా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల జోగిపేట్ అందోల్ కు నూతన బస్సును జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో జెండా ఊపి మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. బస్సులో విద్యార్థులతో మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, కలిసి ప్రయాణించారు. ఈసందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. సమాజంలో మార్పు రావాలంటే, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలంటే, సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను రూపుమాపాలంటే బాలికలు అత్యంత విద్యావంతులై ఉండాలన్నారు. నూతన బస్సును ప్రారంభించినందుకు విద్యార్థులు దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, తోషిబా కంపెనీ ప్రతినిధులు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# హైడ్రాకు స్వచ్ఛందంగా ఫిర్యాదులు..

## ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ముందుకు వస్తున్న ప్రజలు

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంతో హైడ్రాపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది. దశాబ్దాల సమస్యలకు రోజుల్లో హైడ్రా పరిష్కారం చూపడంతో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు, చెరువులు, నాలాల కబ్జాలను చూసి తమకెందుకులే అనుకోకుండా.. హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు.

ఈరోజు సోమవారం హైడ్రా ప్రజావాణి ఫిర్యాదుల్లో బాధితుల కంటే సామాజిక కోణంలో ఆలోచించేవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. మొత్తం 54 ఫిర్యాదులు ప్రజావాణికి వచ్చాయి. ఫిర్యాదులను హైడ్రా ఫైర్ విభాగం అదనపు సంచాలకులు వర్ల పాపయ్య పరిశీలించారు. ఫిర్యాదుల వెనుక ఉద్దేశాలను అడిగి తెలుసుకున్నారు. గూగుల్ మ్యాప్స్, సాటిలైట్ ఇమేజీలతో ఫిర్యాదులను పరిశీలించి తదుపరి చర్యలను సూచించారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి.

## కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ..









భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 5 / అక్షరం న్యూస్ - : క్రీడలు మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తాయని కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో రెడ్డి భాస్కర్ ఆధ్వర్యంలో జరుగుతున్న కొత్తగూడెం క్రికెట్ చాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలకు ముఖ్యఅతిథిగా లక్కినేని సత్యనారాయణ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్యహపరిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలిచినా వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించలని, ఓడిన వారు మరింత పట్టుదలతో ఆడుతూ గెలుపు దిశగా అడుగులు వేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం కొరకు క్రీడాకారులను అందరినీ సమన్వయం చేసుకుంటూ క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.క్రికెట్ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మొదటి మ్యాచ్ న్యూ స్టార్స్ వర్సెస్ స్టార్ లెవెన్ మధ్య జరగగా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న స్టార్ లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 213 రన్స్ చేయగా తర్వాత బ్యాటింగ్ చేసిన న్యూ స్టార్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 108 రన్స్ చేయాగ స్టార్ లెవెన్ జట్టు 105 రన్స్ తేడాతో గెలుపొందారు. ఈకార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, శ్రీనివాస్, రమేష్, క్రాంతి, గొల్లపల్లి అశోక్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ “మార్క్స్’ సిద్ధాంతం..

**మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి..**
**అన్యాయం, అవినతి, దోపిడి నిర్మూళన మార్క్సిజంతోనే సాధ్యం..**
**సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్స్ 207వ జయంతి.**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 5 / అక్షరం న్యూస్ - :
పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు, కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి, మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో సోమవారం మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూటించబడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు పార్టీలకు కలం చెల్లిందన్న వారికి చైనా విప్లవం సరైన సమాధానం చెప్పిందని, చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాలు సోసిలిస్టు మార్గంలో ముందుకు పోతున్నాయన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు డుచుకోవాలని, తద్వారా



కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, గొనె మని, సురేష్, లక్ష్మీనారాయణ ధనలక్ష్మి, దార లక్ష్మి, అక్తర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞానం రైతులకు అందించేందుకు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మార్కెట్ డిమాండ్ అనుగుణంగా**
**సాగు చేస్తేనే రైతులకు మేలు..**
**వ్యవసాయ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం..**
**విజ్ఞానం రైతులకు అందించేందుకు ప్రభుత్వం**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)
రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యాక్రమాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.లిసోమవారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాంక్యాతండా రైతు వేదికలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యాక్రమానికి హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహార సంక్షోభం నుంచి బయటపడేందుకు మనం హరిత విప్లవం ప్రారంభించామని, నేడు మనం మనకు కావాల్సిన ఆహార ఉత్పత్తుల తయారీలో స్వావలంభన సాధించామని అన్నారు.
నేడు రైతులకు దిగుబడి పెరిగినా లాభసాటి కావడం లేదని, రసాయనాల వాడకం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. లిదేశంలో ఉన్న విజ్ఞానం రైతుల దగ్గరకు తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారులి. మన నేల రకం, స్వభావం అనుగుణంగా ఎరువులు, రసాయనాల అవసరం మేరకు మాత్రమే వాడాలని కలెక్టర్ తెలిపారు. లిమనం పంట వేసే ముందు ఎరువులు, రసాయనాలు ఎంత వేయాలో తెలుసుకొని అంతే వేయాలని అన్నారు.లి మన దగ్గర ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని అన్నారు. రైతులు పంటల మార్పిడి విధానం అమలు చేయాలని అన్నారు. చిన్న, సన్నకారు రైతులు కాకుండా 5 ఎకరాల, 10 ఎకరాలు ఉన్న రైతులు ముందుకు వచ్చి వారికున్న కొన్ని ఎకరాలలో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని అన్నారు. ఒక రైతుకు మరో రైతును చూసి మాత్రమే నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల పంట పొలాలు ఉంటే నేడు వరి, పత్తి,మొక్కజొన్న 3 పంటలు 90 శాతానికి పైగా భూముల్లో రైతులు సాగు చేస్తున్నారని అన్నారు. గతంలో ఉన్న పప్పు దినుసులు, మిర్చి, కూరగాయలు, పండ్ల సాగు ఉండేదని అన్నారు. లిమార్కెట్ లో ఉన్న డిమాండ్ అనుగుణంగా పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. కార్బైడ్ రహిత మామిడి పండిస్తే డిమాండ్ ఉందని గమనించి రైతు ఆ దిశగా సాగు చేస్తే త్వరగా మంచి విలువతో అమ్ముకోవచ్చని అన్నారు.లి.రైతులకు లాభం పెరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఖమ్మం నగరంలో ప్రత్యేకంగా మామిడి పండ్ల విక్రయానికి తాత్కాలిక మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు.
దళారులు లేకుండా రైతులు నేరుగా ప్రజలకు అమ్ముకునేలా వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రైతులు ఒకసారి చర్చించుకొని మంచి ప్రయత్నం చేయాలని, ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం



అందిస్తామని అన్నారు.లిఅనంతరం మండలంలో నూతన సాగును ప్రోత్సహిస్తున్న రైతులను కలెక్టర్ సన్మానించారు.లి ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, వైరా కేవీకే శాస్త్రవేత్తలు రవికుమార్, ఖమ్మం అర్బన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి, ఎంపీడివో అశోక్ కుమార్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, మంచుకొండ సొసైటీ అధ్యక్షులు మందడపు సుధాకర్, ఖమ్మం డివిజన్ ఆత్మ చైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, రఘునాథపాలెం సొసైటీ అధ్యక్షులు తాతా రాఘురాం, డివిజన్ ఉద్యానవనాధికారి నగేష్, ప్రతిభ వేదవ్యాస్, శివ, వేంకటేష్, గ్రామ సెక్రెటరీ లాలయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేడు కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ

**పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం..**
**ముఖ్యఅతిథులుగా హాజరు కానున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)
కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మంగళవారం (రేపు) మధ్యాహ్నం 12గంటలకు జరగనుంది.
ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. కావున ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ, సీడీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అందరూ సకాలంలో హాజరుకావాలని దయాకర్ రెడ్డి కోరారు.

## సహచరుడికి బాసటగా నిలిచిన పూర్వ విద్యార్థులు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 5/ వైరా (అక్షరంన్యూస్)
వైరా మండలం, రెబ్బవరం జిల్లా పరిషత్ పాఠశాల 10 వ తరగతి 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థులు,శాస్త్ర చికిత్స చేయించుకున్న తమ సహచరుడు నోముల.రవికుమార్ కు రూ 55 వేల రూపాయలు చెక్ అందించి బాసటగా నిలిచారు. వృత్తి రీత్యా కృష్ణా జిల్లా,నందిగామలో స్థిరపడ్డ రవికుమార్ కుడి చేయి గత ఏడాది గానుగ మిల్లులో పడి, చేతి ఎముక నాలుగు చోట్ల విరగటంతోపాటు, చేతి నరాలు సైతం దెబ్బ తిన్నాయి. ఈ నేపథ్యంలో అతనికి మళ్ళీ శాస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. ఇటీవల అతని కుడిచేతి నరాలకుగాను ఎపి రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స నిర్వహించారు. అందుకు గాను
పెద్ద మొత్తంలోనే ఖర్చు అయ్యింది. శాస్త్ర చికిత్స చేపించుకొని,కష్టాల్లో ఉన్న తమ సహచరుడికి ,కొంతైనా ఆర్థిక చేయుత అందించాలనే సంకల్పంతో, 10.వ తరగతి పూర్వ విద్యార్థులంతా కలిసి రూ 55 వేల రూపాయలు సమకూర్చారు. అట్టి మొత్తానికి సంభందించిన చెక్ ను సోమవారం వైరా పట్టణంలో బాధితుడు రవికుమార్ కు అందించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు బాధితుడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, తామున్నామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బాలబోయిన.నరసింహారావు, సీనియర్ పాత్రికేయులు ఎస్.కె.ఇబ్రహీం, కస్తాల.వినోదలక్ష్మి, బండారు.జ్యోతి, మేడగాని.కిరణ్ కుమార్, పల్లపోతు.రవికుమార్, కేసా.వెంకటగురునాథం తదితరులు పాల్గొన్నారు.

## ఆషా ఖాన్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న మానసా నాని..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 5( అక్షరంన్యూస్)

సత్తుపల్లి : పట్టణం లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఆషా ఖాన్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మానస నాని .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## కూతుళ్లకు ఉద్యోగం వచ్చిన సందర్భంగా తల్లికి సన్మానం చేసిన ఉపాధి హామీ కూలీలు

ఓదెల/ పెద్దపల్లి మే 05(అక్షరం న్యూస్)
చదువుకు పేద ధనికుల తేడా తేడా లేదు కష్టపడి చదివితే ఉద్యోగాలు సంపాదించవచ్చు అనే నమ్మకం కలిగించిన ఇద్దరు అమ్మాయిలు వివరాల్లోకి వెళితే ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన గట్టు రాములు సునీతలకు ఇద్దరు అమ్మాయిలు శ్రీలేఖ సౌమ్య వీరి చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయారు అప్పటినుండి తమతల్లి కాయ కష్టం చేస్తూ పిల్లలను చదివిస్తూ మంచి ఉద్యోగం వచ్చేలా చదివించిందని చదువుకు ధనిక పేద ఉన్నోడు లేనోడనే భేదం లేదని కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా వస్తుందని ఈ విద్యార్థులు నిరూపించారు ఒకరు అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ యూనిట్ బ్యాంకులో ఉద్యోగం సంపాదించారు ఇంకొక అమ్మాయి పి ఆర్ ఏ ఈ ఉద్యోగం సంపాదించింది వీరిని ఆదర్శంగా తీసుకొని ఆడపిల్లలు కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించాలని ఆకాంక్షిస్తూ అమ్మాయిల తల్లిని సునితను ఘనంగా సన్మానించిన ఉపాధి హామీ కూలీలు సునీత మాట్లాడుతూ తమ పిల్లలు ఎంతో చక్కగా చదివి ఇలాంటి ఉద్యోగం సంపాదించినందుకు చాలా గర్వంగా ఉందని నాకు సన్మానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గం శ్రీనివాస్ ఉపాధి హామీ పని ప్రదేశంలోనే ఘనంగా శాల తో సన్మానించారు



# అధికారులు నిర్ణయంతో రోడ్డెక్కిన ధాన్యం రైతులు..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 5 /వైరా (అక్షరంన్యూస్)**

కొనిజర్ల:-కొణిజర్ల మండల కేంద్రంలో ఉన్న రాజు రైస్ మిల్లు రబీ సీజన్ ధాన్యం అలాట్మెంట్ చేయడం జరిగింది. గత నాలుగు రోజుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో నుంచి వచ్చిన ట్రాక్టర్లు, లారీలు మిల్లు వద్ద పడి కాపులు కాసి ఉన్నారు. ఈరోజు మధ్యాహ్నం జిల్లా డిఎస్ఓ రైస్ మిల్లు వద్దకు వచ్చి మిల్లు యజమానిని పిలిచి రైతులు ఎదుట మీ మిల్లులో ధాన్యం బస్తాలు దిగుమతి చేయొద్దని మీ కేటాయించిన పరిమితి అయిపోయిందని దింపుకుంటే రైతులకు డబ్బులు ఇవ్వమని హెచ్చరించాడు. రైతులందరూ మేము గత నాలుగు రోజుల నుంచి మిల్లు దగ్గర ట్రాక్టర్లలో ధాన్యం బస్తాలు తెచ్చి దిగుమతి కోసం ఎదురుచూస్తున్నామని నాలుగు రోజుల తర్వాత మీరు వచ్చి ధాన్యం బస్తాలు దిగుమతి చేయొద్దని అంటే ఇప్పటికే అదనపు కిరాయిలు చెల్లించామని తరుగు కూడా అంగీకరించామని మరల ఇబ్బంది పెట్టడం సరికాదని రైతులు బ్రతిమలాడిన డిఎస్ఓ అంగీకరించకుండా వెళ్లిపోవడంతో ఆగ్రహంతో రైతులు మిల్లు పక్కనే ఉన్న రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రైతుల రాస్తారోకో విషయం తెలుసుకున్న తెలంగాణ రైతు జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రగతి శీల రైతు సంఘం జిల్లా నాయకులు కంకణాల అర్జున్ రావు,సివై పుల్లయ్య సంఘీభావంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించడానికి రోజులు పడుతుందని తీరా రైస్ మిల్లు దగ్గరికి వచ్చాక నాలుగు రోజులు తర్వాత ఇక్కడ దిగుమతి చేసేది లేదు రైతులేని పోవాలంటే ఎలా కుదిరిద్దని కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రభుత్వ అధికారులు సిబ్బంది రైస్ మిల్లుకి ట్రాక్ సిటి రాసిన తర్వాతనే మిల్లు దగ్గరికి ట్రాక్టర్లు వచ్చాయని ఇప్పుడు కుదరదు అంటే రైతుల నష్టపోతారని మిల్లు దగ్గర ఉన్న ట్రాక్టర్లు లారీలు దాన్ని పై



అధికారులకు విన్నవించారు , మరోవైపు అకాల వర్షాలు కురిసి రైతులు నష్టపోతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి కోరారు,అక్కడ చేరుకున్న కొనిజర్ల తాసిల్దార్ కొణిజర్ల ఎస్సై పై అధికారులతో మాట్లాడి రైస్ మిల్లు దగ్గర ఉన్న ట్రాక్టర్లు లారీలు నుంచి ధాన్యం బస్తాలు దిగుమతికి అంగీకరింపజేయడంతో ఆందోళన విరమించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి





**భద్రాద్రి కొత్తగూడెం మే 05 అక్షరం న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ మరియు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు:- జూలూరుపాడు మండలం కాకర్ల రెవెన్యూ గ్రామంలో నివాసం ఉంటున్న వంగవీటి ప్రేమ కన్యాకుమారి సర్వేనెంబర్ 115/ఓ 1 లో ఎకరం ఆరుకుంటల భూమి కి డిజిటల్ పట్టాదారు పాసుపుస్తకం కలిగి ఉన్నానని, సదరు భూమిపై అన్ని హక్కులు ఉన్నప్పటికీ పూణెం సూరయ్య తండ్రి ముత్తయ్య అను వ్యక్తి తన అనుచరులతో మా భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించగా 2021 అవసరంలో పోలీసుల రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించగా భద్రాచలం మొబైల్ కోర్టు మరియు హైకోర్టు వారు తమకు అనుకూలంగా తరువులు జారీ చేసినప్పటికీ సదరు వ్యక్తి తన అనుచరులతో వ్యవసాయ పనులు చేస్తున్న మనుమడు చెక్కి లాల సందీప్ మరియు కూలీలను కర్రలతో కొట్టి దౌర్జన్యంగా బయటకు వెళ్లగొట్టారని కావున సదరు వ్యక్తిపై చట్టపర్తి చర్యలు తీసుకొని న్యాయం చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం కొత్తగూడెం ఆర్డీఓ మధుకు ఎండార్స్ చేశారు. సుజాతనగర్ మండలం సర్వారం కోయగూడెంలో నివాసం ఉంటున్న జరుపుల లక్ష్మణ్ తండ్రి దేర్లా కు లక్ష్మీదేవి పల్లి మండలం కారుకొండ పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల 2006వ సంవత్సరంలో ప్రభుత్వం వారు దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్ట్ కొరకు పెద్ద సైజు కాలువ తన పొలం గుండా త్రవ్వేరని దానికి దాదాపు నాలుగు ఎకరాల భూమి కోల్పోయానని, కానీ కాలువలో నీళ్లు రానందున కాలువ పూడ్చాలంటే పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు మరియు మట్టి అవసరం ఉన్నందున ప్రభుత్వం వారు నా భూమిలో ఉన్న కాలువను పూడ్చాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం సుజాతనగర్ తాసిల్దార్ కు ఎండార్స్ చేయడం జరిగింది. ఇల్లందు మండలం పూబెల్లి గ్రామంలో నివాసం ఉంటున్న రైతులు తాము వ్యవసాయం వ్యవసాయం చేసుకునేందుకు వీలుగా వ్యవసాయ భూముల్లో బోర్ వేసుకున్నాం కానీ విద్యుత్ సౌకర్యం లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని, కావున ఆర్థికంగా వెనకబడినటువంటి గిరిజనులు వ్యవసాయం చేయుటకు ఉచిత విద్యుత్ మంజూరు చేయించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ ఈ ఈ కి ఎండార్స్ చేయడం జరిగింది. పాత పాల్వంచ శ్రీనివాసపురం కాలనీలో నివాసం ఉంటున్న ఎండి షాకిర బేగం తాను ఒంటరి మహిళలని ఎటువంటి ఆధారం లేని తాను ప్రభుత్వం వారు నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నానని, తనకి అన్ని అర్హతలు ఉన్నాయని కావున మైనార్టీ శాఖ ద్వారా రాజీవ్ యువ వికాసం రుణం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది. పినపాక మండలం ఎల్లాపురం గ్రామం లో నివాసం ఉంటున్న చర్ప చిన్న లక్ష్మి భర్త ఎల్లయ్య తమకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాగలిగిన 4 ఎకరాల 20 సెంట్లు భూమి ఉన్నదని, భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని ఇట్టి భూమి పై తెలంగాణ ప్రభుత్వం వారు ఇస్తున్న రైతుబంధు, రైతు రుణమాఫీ తమకు ఇప్పటివరకు మంజూరు అవలేదని కావున తమకు రైతుబంధు మరియు రైతు రుణమాఫీ మంజూరు అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది. భద్రాచలం, సుభాష్ నగర్ లో నివాసం ఉంటున్న గండేపల్లి రామకృష్ణ తండ్రి చక్రం గత 20 సంవత్సరాల నుండి అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నామని, వికలాంగుడు అయిన తను ఇటువంటి పని చేయలేకపోతున్నాను అని కావున తనకు దివ్యాంగుల కోటాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పిడి హౌసింగ్ కు ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**భద్రాచలం మే 05 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో దుమ్ముగూడెం మండలం అంజుబాక గ్రామానికి చెందిన శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ సభ్యులకు ఐదు లక్షల రూపాయల చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు 19 లక్షల 80,000 సబ్సిడీతో 33 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ను గిరిజన యువతి యువకులు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ మరియు ఇటుకల తయారీ మరియు మార్కెటింగ్ సౌకర్యం గురించి యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 33 లక్షల కాస్ట్ తో శ్రీ ముత్యాలమ్మ యాష్ బ్రిక్స్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన సిమెంట్ ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. యూనిట్ ఏర్పాటుకు33 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 19,80,000 లక్షలు సబ్సిడీ మరియు 3,30,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 9,90,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని యువతీ యువకులు తెలిపారు . నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న ఇటుకలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడానికి కాంట్రాక్టర్స్ తాపీ మేస్త్రీలతో సత్సంబంధాలు పెట్టుకొని సకాలంలో వారికి ఇటుకలు సరఫరా చేయాలని, దీనికి కావలసిన ముడి సామాన్లు సరసమైన ధరలకు కొనుగోలు చేసి మన్నికైన ఇటుకలు తయారు చేయాలని అన్నారు. అలాగే బ్యాంకు ద్వారా తీసుకున్న రుణం ప్రతినెల సకాలంలో చెల్లిస్తే మరల యూనిట్ నడవడానికి అవసరానికి బ్యాంకు అధికారులు రుణాలు అందించడానికి మక్కువ చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు ఉబ్బా కమలమ్మ, భద్రమ్మ, తిరుపతమ్మ, కార్తీక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకంఠమహేశ్వర స్వామికి జలాభిషేకం

## ఘనంగా ఎల్లమ్మ తల్లి పుట్ట కమ్మి పూజలు






**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 05:**

మండల కేంద్రంలో ఐదు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తున్న గ్రామ దేవతలఉత్సవాలలో భాగంగా రెండవ రోజయిన సోమవారం శ్రీకంఠమహేశ్వర స్వామికి జలాభిషేకం చేసేందుకు గౌడ సంఘం సభ్యులు నీళ్ల బిందెలతో అధిక సంఖ్యలో తరలి వెళ్లి, కంఠమహేశ్వర స్వామికి జలాభిషేకం చేశారు, అలాగే గ్రామంలోని ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజల ద్వారా పుట్ట కమ్మి, పుట్ట బంగారాన్ని తీసుకొచ్చారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోళ్ల శ్రీనివాస్, బాల్నే నాగభూషణం, మల్కపురం అన్వేష్, ఎర్రాల్ల చిన్నయాదగిరి, రంగు జనార్దన్, మహేందర్, కోళ్ల సందీప్, హరీష్, సతీష్, ఎస్సీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మండలం వ్యాప్తంగా కంపించిన భూమి భయంతో ప్రజలు బయటికి పరుగులు



**ఓదెల/ పెద్దపల్లి మే 05(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పలు గ్రామాలలో దాదాపు ఎనిమిది గంటల సమయంలో సాయంత్రం భూకంపం సంభవించింది రిక్టర్ స్కేల్ పై 3.9 గా నమోదైనట్టు తెలిసింది ఒక్కసారిగా భూకంపం రావడంతో ఫ్యాన్లు టేబుల్ పై గ్లాసులు కింద పడటంతో ప్రజలు భయంతో బయటికి పరుగులు తీశారు గత కొన్ని రోజులుగా అధికారులు రామగుండం ప్రాంతానికి భారీ భూకంపం వస్తుందని చెప్పడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు ఎప్పుడు ఏం జరుగుతుందని భయం గుప్పెట్లో జీవిస్తున్న దాదాపు రెండు సెకండ్ల చెప్పు భూమి కనిపించిందని పలువురు చెప్తున్నారు

## కూసుమంచిలో కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం

### పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)**



కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మంగళవారం, మధ్యాహ్నం 12గంటలకు జరగనుంది. ఈ మేరకు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ఖమ్మంజిల్లా పీసీసీ అబ్జర్వర్ నాయిని రాజేందర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరవుతారని తెలిపారు. కావున ఖమ్మం రూరల్, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మార్కెట్ కమిటీల, ఆత్మకమిటీ, సీడీసీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు అందరూ సకాలంలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని శివరామకృష్ణ కోరారు.

## తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆహ్వానం..

ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణంపై పాలేరు నియోజకవర్గ సన్నాహక సమావేశం కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో ఈనెల 6వ తేదీన మంగళవారం (నేడు) మధ్యాహ్నం 12గంటలకు జరగనుంది. కావున తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు .నాయకులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని
తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లం శ్రీనివాస్ కోరారు.



## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### ... అదనపు కలెక్టర్ డి.వేణు



**పెద్దపల్లి, ప్రతినిధి మే 5 అక్షరం న్యూస్**

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన భోగి రాజు రహదారి కింద సర్వే నెంబర్ 36/3 లోని 30 గుంటల భూమి కోల్పోయానని తనకు 14 గుంటల డబ్బులు మాత్రమే వచ్చాయని మిగిలిన 16 గుంటల డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించే చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం 16వ వార్డుకు చెందిన కనకయ్య సర్వే నెంబర్ 1459 లో అర గుంట భూమి 1998 లో కొనుగోలు చేశానని, తనకు ఆ భూమిని సాధా బైనామా చేసి తన పాస్ పుస్తకంలో చేర్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.దప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మే 20 కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మే 20 కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ఎన్టీపీసీలో సోమవారంవ్యాపార వాణిజ్య సంస్థల యజమానులకు సిఐటియు నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. సిఐటియు జిల్లా కోశాధికారి యం రామాచారి ఏరియా కన్వీనర్ గిట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మే 20న జరిగేది సమ్మెలో కార్మికులందరూ పాల్గొంటారని యజమాన్యం సహకరించాలని కోరారు. శతాబ్ది కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు కోడులుగా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది కోడుసు అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అన్ని కార్మిక సంఘాలు భావించాయి దేశంలోని పరిస్థితి నంతటిని సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి ఆ పిలుపును ఈ పారిశ్రామిక ప్రాంతంలోని కార్మిక సంఘాలు నిర్ణయించాయి మే 20న జరిగే సమ్మెలో సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు పెట్రోల్ బంకులు షాపింగ్ మాల్స్ షోరూమ్స్ హోల్ సేల్ కిరాణా షాపులకు పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22 సబ్ సెక్షన్ (1) నీ అనుసరించి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది సమ్మె డిమాండ్స్ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి కార్మికులందరికీ కనీస వేతనం 26000 ఇవ్వాలి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ధరల పెరుగుదలను నియంత్రించాలి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి తదితర డిమాండ్లతోని కూడిన సమ్మె నోటీసులు ఎన్టిపిసి లోని పెట్రోల్ బంకులు షాపింగ్ మాల్ షో రూమ్ లు హోల్సేల్ కిరాణా షాపుల యజమానులకు ఈరోజు అందజేయడం జరిగింది.ఏం రామాచారి, గిట్ల లక్ష్మారెడ్డి,అక్కపాక శంకర్ ముత్తునూరు సంపత్ పాల్గొన్నారు.

## సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మే 20న జరిగే దేశ వ్యాప్తం సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఈరోజు కుందన పల్లి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్. డిపోల మేనేజర్లకు సమ్మె నోటీసులు జారీ చేశారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి రామాచారి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిర సిస్తూ మే 20 స దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఫెడరేషన్లు పిలుపునిచ్చాయి, కనీస వేతనం రూ 26 వేలు నిర్ణయించాలని, కార్మికుల్ని పట్టు బానిసరిగా మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వసంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలనీ పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని, తదితర డిమాండ్లతో మే 20 జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆయిల్ సెక్టార్ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐఓసీఎల్ డిపో వద్ద సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం రామాచారి గిట్ల లక్ష్మారెడ్డి, ఐఓసీఎల్ నాయకులు సంపత్ మారుతి, మరియు అక్కపాకశంకర్, ముత్తునూరు సంపత్ పాల్గొన్నవారు

# తుపాకులు విడిచిపెట్టి లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవండి..

### నక్సలైట్లపై నిషేధం ఎత్తివేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా..

### తుపాకిని నమ్ముకుంటే తుపాకితోనే చనిపోతారు..

### నక్సలైట్లతో చర్చలు జరపడం బిజెపి విధానం కాదు...

### కేంద్ర మంత్రి బండి సంజయ్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

నక్సలైట్లు తుపాకులు విడిచిపెట్టి లొంగిపోయి జన జీవన స్రవంతిలో కలవాలని.. నక్సలైట్లతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎన్టిపిసి విఐపి గెస్ట్ హౌస్ లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నక్సలైట్ల పైన అంత ప్రేమ ఉంటే కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు చర్చలు జరపలేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నక్సలైట్లపై నిషేధం విధించిందని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నక్సలైట్లపై నిషేధం ఎత్తివేసే దమ్ముందా అని ఆయన ప్రశ్నించారు. ప్రజా సంఘాల పేరిట కొంతమంది వచ్చి ముఖ్యమంత్రిని కలిస్తే వారికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి చర్చలు జరపాలని పిలుపునివ్వడం సిగ్గుచేటు అని అన్నారు ఎంతోమంది కాంగ్రెస్ పార్టీ నాయకులను చంపిన నక్సలైట్లతో చర్చలు జరపడం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు ఇది శాంతి భద్రతల సమస్యగా చూడాలని సామాజిక కోణంగా చూడకూడదని ఆయన అన్నారు. శవాలు మోసాడు తప్ప వరవర్ రావు, అరగోపాల్ లాంటి వ్యక్తులు చివరికి ఏం సాధించారని అన్నారు ఇప్పటికీ అడవుల్లో ల్యాండ్ మైండ్స్ పెట్టి పోలీసులు బలగాలను మట్టి పెడుతున్న నక్సలైట్లను వెనకేసుకు రావడం అన్యాయం అన్నారు ఆదివాసీలు ఎవరు కూడా తుపాకులు పట్టుకోరని ఎవరిని చంపారని ఆయన అన్నారు. ఆదివాసీలను ఎవరు చంపడం లేదని ఆయన ప్రజల్ని చంపే వారినే చంపుతున్నారని చెప్పారు. రాష్ట్రానికి ఏమీ చేయడం లేదని ఆనాడు కెసిఆర్ ఈనాడు రేవంత్ రెడ్డి బిజెపిపై గగ్గోలు పెడుతున్నారని కానీ ఇప్పటివరకు 12 లక్షల కోట్ల అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల అమలు చేస్తామని బండి సంజయ్ అన్నారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి చర్చలకు రావాలని ఆయన పిలుపునిచ్చారు ఆరోగ్యారెంటీలు అమలు చేయకపోవడంతో ఎమ్మెల్యేలకు మంత్రులకు గ్రామాలలో తిరగడం లేదని ప్రజల నుంచి తిరస్కారం ఎదురవుతున్నదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి క్యాతం వెంకటరమణ బల్మూరి వనిత సోమవరపు లావణ్య కోమల మహేష్ జి ధర్మపురి మేడి సత్యం ఇతర నాయకులు పాల్గొన్నారు. కాగా కాగజ్నగర్లో రోడ్డు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన కేంద్రమంత్రి నితీష్కరి కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఎన్ టి పి సి రామగుండం విఐపి గెస్ట్ హౌస్ లో కార్యకర్తలను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలుకుతూ పోలీసులు గౌరవ వందనం చేశారు. బిజెపి నాయకురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో బండి సంజయ్ కి ఘన స్వాగతం లభించింది.

## ఘనంగా నిసార్, ఇమ్రాన్ స్మారక ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్..





**విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన బిజేపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి..!**


**జ్యోతి నగర్ ఎన్టిపిసి పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గత నెల 24 న రామగుండం జెన్ కో గ్రౌండ్ లో రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి- పోచం సహకారంతో ప్రారంభమైన, నిసార్ మరియు ఇమ్రాన్ గార్ల స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలు సోమవారం ముగిసాయి.మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి బిజేపి పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు.మ్యాచ్ ప్రారంభం నుండి మొత్తం 32 టీం లు పాల్గొనగా, తుది పోటీలో రఘు 11 టీం మరియు ప్రకాశ్ జిడికే టీం జట్లు తలపడ్డాయి...ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో ప్రకాశ్ జిడీకే జట్టు విజయం సాధించింది...మ్యాచ్ అనంతరం విన్నర్ టీం కి 25000/ - రూపాయలు మరియు రన్నర్ టీం కి 15000/- రూపాయలని విజేతలకు అందజేశారు...ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ "క్రీడలు మన జీవితంలో ఒక భాగంగా మారాలి అన్నారు.ఇవి శారీరకంగా కాదు, మానసికంగా కూడా మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపించడం అభినందనీయం అని, ఈరోజు జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ ద్వారా క్రీడాకారులు ఎంతో మంచి ప్రతిభ చూపారని అన్నారు.గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభని వెలికితీసేందుకు ఇటువంటి టోర్నమెంట్లు బలమైన వేదికలు అవుతాయన్నారు...ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వంగా గానీ, సంఘస్థాయిలో గానీ మరింతగా ప్రోత్సహించాలన్నారు.విజేతలు మాత్రమే కాదు, పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనీయులే అన్నారు. విజయం ఓటములు క్రీడల్లో సహజం, కానీ వాటి ద్వారా నేర్చుకునే పాఠాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి మరియు మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, ఊరగొండ అపర్ణ,క్యాతం వెంకటరమణ,పిడుగు కృష్ణ, ముసుకుల భాస్కర్ రెడ్డి,కోమల మహేష్,మచ్చ విశ్వాస్,తోట కుమారస్వామి,సిలువేరు అంజి,జక్కుల నరహరి,ఐత పవన్,దెబ్బట కమల్,బుసిపాక సంతోష్ ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో 'వసంత్ ' ఇద్దరికీ చూపు..!

### - ఆత్మహత్య చేసుకున్న కొడుకు- పుట్టెడు దుఃఖంలో తల్లిదండ్రులు

### - బిడ్డ జ్ఞాపకాలను బతికించేందుకు నేత్రదానం - అవగాహన కల్పించిన సదాశయ ఫౌండేషన్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 05 అక్షరం న్యూస్:**

కొడుకు చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు... ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాధించడానికి అతని నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ లో నివసించే వేముల రవి శంకర్-జయలక్ష్మి ల కుమారుడు అందరితో అన్యోన్యంగా ఉండే వసంత్ కుమార్, ఆదివారం, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు అకాలమరణంతో తల్లిదండ్రులతోపాటు మృతురాలి పెదనాన్న పెద్దమ్మ లు రాజేందర్-చండిరాణి అన్నయ్య వర్షిత్ కుమార్ శోకసంద్రంలో మునిగిపోయారు. వసంత్ నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు కంటి చూపును ప్రసాదించ వచ్చని, ఇద్దరు అంధులతో ఈ లోకాన్ని అతని కళ్ళు సజీవంగా చూస్తూనే ఉంటాయని తల్లితండ్రులకు సదాశయ ఫౌండేషన్ రాజన్న, లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్ మారుతి మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబ సభ్యులు వసంత్ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. దీంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో వసంత్ నెత్రాలను సేకరించి, హైదరాబాదుకు తరలించారు. అనంతరం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ నుంచి వచ్చిన అభినందన పత్రాన్ని ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి, గౌరవ సలహాదారు నూక రమేష్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , సెంటినరీ కాలనీ కన్వినర్ సమ్మయ్య చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేసి అభినందించారు. విషాదంలో కూడా మరో ఇద్దరు అంధులకు వెలుగులు పంచడానికి నేత్రదానం చేయడానికి ముందుకు కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, మెరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, లైన్స్ క్లబ్ సెంట్రింగ్ కాలనీ డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి గంటవెంకటరమణారెడ్డి రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# అక్రమంగా నివసిస్తున్న వలసదారులను పంపించేయాలి..

## సీపీ, జిల్లా అడిషనల్ కలెక్టర్లకు బిజెపి వినతి కార్టన్ సెర్చ్ నిర్వహించి జల్లెడపట్టాలి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)**

జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లకు వినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పిలుపుమేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. అందులో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం, పోలీసు కమిషనర్ కార్యాలయాలకు వెళ్లిన బిజెపి శ్రేణులు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో అడిషనల్ కలెక్టర్, పోలీస్ కమిషనర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్దతుతో దేశంలో అక్రమంగా ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతాల్లో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వలసదారులను చేధించి వారి దేశాలకు పంపించాలని చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందిన వారిని కార్టన్ సెర్చ్ నిర్వహించి గుర్తించాలని కోరారు. హెూం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025-ఫ.ఐ, ఫారినర్స్ యాక్ట్‌లను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవీ.రమేష్, శీలం పాపారావు, గంటేలా విద్యాసాగర్, పాలేరు అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ నున్నా రవి కుమార్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, మధిర అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ పెరుమాళ్లపల్లి విజయరాజ్, మందడపు సుబ్బారావు, గుత్తా వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ అధ్యక్షులు గడిల నరేష్, త్రీటౌన్ అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి, రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు నాయక్, నాయకులు రుద్ర ప్రదీప్, అత్తి విజయారెడ్డి, దొడ్డా అరుణ, మందా సరస్వతి, వీరవెల్లి రాజేష్ గుప్తా, రవి రాథోడ్, రవీందర్, యుగంధర్, ఆర్‌విఎస్.యాదవ్, శాసనాల సాయిరాం, పసుమర్తి సతీష్, దార్ల శంకర్, పి.జనార్ధన్, పాలెపు రాము, మార్తి వీరభద్రప్రసాద్, టి.భద్రం, డి.దాస్ పాల్గొన్నారు.



# ఓటికుండలుగా మంత్రుల మాటలు..

## పేదలకు పట్టాలు.. పెద్దలకు ఇండ్లు..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 5/ తల్లాడ (అక్షరంన్యూస్)**

నిరుపేదలకు గూడు కల్పించాలని సదుద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో చిన్న పిర్యాదు వచ్చిన ఊరుకునేది లేదు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు ఓటి కుండలుగా మార్చుతున్నారు తల్లాడ మండలంలోని కొందరు అధికారులు. 76 ఏండ్ల స్వతంత్ర భారతంలో నేటికీ సరైన గూడు లేని నిరుపేదలందరో 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తుంది.ఎన్నికల మేనిఫెస్టివల్ హామీ ఇచ్చిన ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపికను మొదలుపెట్టింది.అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్టు తల్లాడ మండలం కొంతమంది చోటా నాయకులు,అధికారులు తీసుకుంటున్న నిర్ణయం ఇందిరమ్మ ఇల్లు అనేది నిరుపేదలకు అందని ద్రాక్షగా మారింది.గుడిసెల్లో నివసించే వారికి, ఒంటరి మహిళలకు ఆర్థిక పరిస్థితి సరిగా లేని వారికి గృహాలు కేటాయించాలని నిబంధనలు ఉన్నా, తమకు నచ్చిన వారికి, అర్హత లేకపోయినా,ఇల్లు కేటాయించి, అభాసు పాలవుతున్నారు అనే ఆరోపణలు ఉన్నాయి.నాయిని, నాగమణి, ఎర్రబోలు రంగమ్మ, అరబోలు కృష్ణవేణి, పాలగాని, పద్మవతిఎర్రబోలు కృష్ణవేణి, ఇలాంటి ఎందరో అర్హులైన వారికి ఇల్లు కేటాయించలేదు. ఇప్పటికైనా సంబంధిత సర్వే అధికారులు గ్రామంలో పరిశీలించి అర్హులకు ఇల్లు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల సందర్శన ..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 5/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ జిల్లా కమిటీ సభ్యులు సేలం సత్యనారాయణ రెడ్డి మండల అధ్యక్షులు కళ్యాణ్ కృష్ణయ్య ఈ సందర్భంగా రైతులు రైతు సంఘానికి అనేక సమస్యలు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు సరిగ్గా జరగటం లేదని అకాల వర్షాలకు ధాన్యం తడిసి పాడైపోతుందని గన్ని బ్యాగ్స్ కొరత ఉందని లారీలు రావడం లేదని కాంట్రా బస్తాలను కొనుగోలు సెంటర్ల వద్దే ఉంచటం వలన వాటికి కాపలా ఉండాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందని టార్పాలిన్ అందుబాటులో లేవని ఎక్కువ రోజులు కొనుగోలు కేంద్రాలలోనే ఉండటం వలన ఇతర వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నామని తరుగు పేరుతో మిల్లర్లు ఒక్కో వస్తాకు రెండు మూడు కేజీలు ఇస్తే తీసుకుంటామని చెబుతున్నారని ఇలా పలు సమస్యలు రైతుసంఘం ముందు వెల్లడించారు. ఈ సమస్యలన్నింటినీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చరవాణి ద్వారా సివిల్ సప్లై డిఎం సివిల్ సప్లై డిటి తల్లాడ తహసిల్దార్ తో సంప్రదించగా వెంటనే గన్ని బ్యాగ్స్ పంపిస్తామని లారీలను ఈరోజే పంపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకు సిద్ధమైన రైతులు విరమించుకున్నారు. అనంతరం కుర్నవల్లి గ్రామంలో రైతులతో మాదినేని రమేష్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే తల్లాడ తాసిల్దార్ కార్యాలయాన్ని మండల వ్యాప్త రైతులను సమీకరించి ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వారి వెంట రైతు సంఘం మండల నాయకులు ఐలూరి రామిరెడ్డి కట్ట దరగయ్య దూల జనార్ధన్ చిన్న కృష్ణారెడ్డి వర కిషోర్ రెడ్డి ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట..

## ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి,మద్దినేని స్వర్ణ కుమారి



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. 113మంది లబ్ధిదారులకు సుమారు రూ. 40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

# గద్దర్ ఐకాన్ అవార్డు అందుకున్న బాలు కాంపల్లి..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్ బిర్లా సైన్స్ భాస్కర్ ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం జరిగిన సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ అరుణ ఉపాదృష్ట ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో "గద్దర్ ఐకాన్ అవార్డు" ను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కవి, గాయకుడు బాలకృష్ణ అలియాస్ బాలు కాంపల్లి, స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. బాలు కాంపల్లి ఉద్యమ పాటలు, జానపద పాటలు రాస్తూ.. పాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో ప్రదర్శనలు ఇచ్చాడు. తెలంగాణనే కాకుండా ఆంధ్రప్రదేశ్. చతీస్ గడ్. కర్ణాటక, ఢిల్లీ, ముంబైయి రాష్టాలలో కూడా తన బృందంతో ప్రదర్శనలు నిర్వహించారు. గల్ఫ్ దేశాలకు వెళ్ళి మోసపోయి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న మహిళలపై పాటలు, బతుకమ్మ పాటలు, జానపద పాటలు, పొలిటికల్, అభ్యుదయ పాటలు రాస్తూ రచయితగా రానిస్తున్నాడు బాలు కాంపల్లి. హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ సాంస్కృతి సారధి చైర్మన్ వెన్నెల గద్దర్, విమలక్క, వేగుగోపాలాచారి, సంస్థ చైర్మన్ అరుణ అశోక్ చేతుల మీదుగా గద్దర్ ఐకాన్ అవార్డు అందుకోవటం జరిగింది. బాలు కాంపల్లి గద్దర్ అవార్డ్ రావటం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా కవులు, కళాకారులు, రెడ్డిగూడెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రతి రైతుకు ఐడీ కార్డు..

## 11 అంకెలతో ప్రత్యేక నంబర్ కేటాయింపు..

### రైతు రిజిస్ట్రేషన్ ను పరిశీలించిన .. జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి.పుల్లయ్య



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)**

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఫార్మర్ ఐడీ' ప్రాజెక్టు అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు గుర్తింపు సంఖ్యను కేటాయించ నున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖాధికారి డి. పుల్లయ్య తెలిపారు. సోమవారం ఖమ్మం జిల్లా, రఘునాధపాలెం మండలం, వి వెంకటాయపాలెం క్లస్టర్ లో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు క్రింద ప్రతి రైతుకు 11 నంబర్ల యూనిక్ ఐడీ కేటాయించి, వారికి ఉన్న భూమి రకం, సాగు, వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో ప్రభుత్వం నమోదు చేయనుందన్నారు. మే 5 నుంచి జూన్ 5 వరకు నెలరోజులపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలవుతున్న ఈ పథకం ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ విప్లవం రానుందని ఆయన అన్నారు. ఫార్మర్ ఐడీ అనేది రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు అని దీనిని ఆధార్ కార్డుతో లింక్ చేయనున్నట్లు తెలిపారు . ఈ 11 అంకెల ఐడీలో రైతు పేరు. ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, పట్టాదారు పాస్ బుక్ వివరాలు, భూమి రకం(ఎర్ర నేల, నల్ల నేల, తరి, మెట్ట), సర్వే నెంబర్లు, సాగు చేసిన పంటలు.. పూర్తి సమాచారం నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ ఐడీద్వారా రైతు సాగు వివరాల చిట్టా అంతా ఒకే క్లిక్ తో తెలుసుకోవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ నిధి, సాయిల్ హెల్త్ కార్డు, ఫసల్ బీమా యోజన వంటి పథకాలకు ఇది తప్పనిసరి కానుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అవసరంలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. రైతులు విధిగా ఏఈఓ ల వద్దకు వచ్చి ఆధార్ తో పాటు లింక్ అయిన ఫోన్ నెంబర్ వివరాలతో వచ్చి నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వెంకటాయపాలెం క్లస్టర్ లో జరుగుతున్న రైతు నమోదు కార్యక్రమమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఏఈఓ బాలబత్తుల శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ ఆశాజ్యోతి కార్ల్ మార్క్స్

## రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్,

**జ్యోతి నగర్ఎన్టిపిసి, మే 5 : పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ప్రపంచ కార్మిక వర్గపు ఆశాజ్యోతి కార్ల్ మార్క్స్ అని రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ పేర్కొన్నారు. సోమవారం రామగుండం మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్ల్ మార్క్స్ 208వ జయంతి కార్యక్రమంలో వారు పాల్గొని కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని దోపిడీ నుంచి విముక్తి చేసే గొప్ప సిద్ధాంతాన్ని మార్క్స్ రూపొందించారని అన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో నిరుద్యోగం, పేదరికం రోజురోజుకు తీవ్రమవుతున్నాయని తెలిపారు. ఒక మనిషిని ఇంకొక మనిషి దోపిడీ చేసే వ్యవస్థకు వ్యతిరేకంగా వర్గ పోరాటాన్ని కార్ల్ మార్క్స్ ఉధృతం చేశారని పేర్కొన్నారు. సమాజంలో అందరికీ తిండి, ఇల్లు, బట్ట లాంటి కనీస సౌకర్యాలు అందుబాటులోకి రావాలని, దానికి అనుగుణంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారన్నారు. సమాజంలో రోజురోజుకు పేదల సంఖ్య పెరుగుతోందని, అదే స్థాయిలో కార్పొరేట్ల సంపద కూడా తీవ్రంగా పెరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. ధనిక, పేదల మధ్య అంతరాలు తగ్గించేందుకు మార్క్సిజం కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. శ్రామిక వర్గం కులం, మతం ప్రాతిపదికన కాకుండా శ్రమ ఆధారంగా ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. మార్క్స్ జీవితంలో అనేక త్యాగాలు మనకు స్ఫూర్తిదాయకమని, ఆ త్యాగాల స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మార్క్స్, ఎంగిల్స్ కార్మిక వర్గం కోసం తమ యావదాస్తిని త్యాగం చేయడంతో పాటు కుటుంబంలో అనేక రకాల ఇబ్బందుల్ని ఎదుర్కొని ముందుకు సాగారని అన్నారు. అలాంటి త్యాగ స్ఫూర్తితో దోపిడీ సమాజానికి వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాసరాజయ్య, సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, దుర్గం వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి అఖిలభారత అధ్యక్షుడు సంజీవరెడ్డిని కలిసిన పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ నేతలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఐ ఎన్ టి యు సి పెద్దపల్లి జిల్లా నూతన కమిటి నేతలు జాతీయ కార్యదర్శి బాబర్ సలీం పాషా సూచనతో సోమవారం హైదరాబాద్ లో అఖిలభారత ఐ ఎన్ టి యు సి జతీయ అధ్యక్షులు సంజీవ రెడ్డి ని వారి కుమారుడు అజిత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డిని శాలువాతో సత్కరించారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భూముల చందర్ తన జిల్లా కమిటీని ఆయనకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు న్యాయం చేయడానికి నిరంతరం పనిచేయాలని బోధించారు. పర్మనెంట్ సంఘటిత సంఘటిత కార్మిక రంగం అంత ఒకటి కావాల్సిన తరుణం ఆసన్నమైంది అన్నారు. యూనియన్ ను అన్ని రంగాల్లో బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు భూమల్ల చెందర్. ప్రధాన కార్యదర్శి. విజయమోహన్. ఉపాధ్యక్షులు. మేకల సతీష్ కార్యదర్శులు. గోషిక రవి. బొద్దున శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధన లోబడి నడపాలి



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం మండలంలో ఉన్న ప్రయివేట్ పాఠశాలల సమావేశం సోమవారం గోదావరిఖని లోని ప్రాథమిక పాఠశాల గాంధీపార్క్ లో జరిగింది. ఈ సమావేశం లో మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య మాట్లాడుతూ ప్రతి పాఠశాల ప్రభుత్వ నియమ నిబంధనలతో నడపాలని,పాఠశాలలో పుస్తకాల విక్రయం చేయవద్దని, మండల విద్య శాఖ నుండి అడిగే వివరాలను సకాలంలో ఇవ్వాలని,ఆపార్, యూ డైస్ అప్డేషన్ పూర్తి చేయాలని,పెదపల్లి జిల్లాలో మండలాన్ని మొదటి స్థానంలో ఉంచాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో ప్రయివేటు ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రామ్ కుమార్, వెంకటేష్, గౌస్, శ్రీలత,సీనియర్ టీచర్ స్వరూప్ చంద్ పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి చేయూత



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 05 అక్షరం న్యూస్:**
తన చిన్ననాటి మిత్రుని కుటుంబానికి తన వంతుగా చేయూతనిచ్చాడు.కమాన్ పూర్ మండలంజూలపల్లి గ్రామానికి చెందిన తన చిన్న నాటి మిత్రుడు మద్దూరి రమేష్ దశ దిన కర్మ సందర్భంగా రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే జూలపల్లి గ్రామ వాసి మిత్రుడు మాదాసు సాగర్ 25 కిలోల బియ్యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా.. తన స్నేహితుడితో ఉన్న అనుబంధం.. గుర్తు చేసుకున్నారు.

## నష్టాలతో మనస్తాపం.. యువకుడి బలవన్మరణం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 05 అక్షరం న్యూస్:**



ఆన్లైన్ బెట్టింగ్కు మరో యువకుడు బలయ్యాడు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ఆదివారం జరిగిన ఈ సంఘటనపై ఎస్ఐ చంద్రకుమార్ కథనం ప్రకారం..సెంటినరీ కాలనీ టీ2- 185 క్వార్టర్లో నివసిస్తున్న వేముల విజయ, రవిశంకర్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. విజయ గృహిణి కాగా, రవిశంకర్ ఓసీపీ-2 షావెల్ ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. వీరి పెద్ద కుమారుడు హైదరాబాద్లో నివసిస్తున్నాడు. చిన్న కుమారుడు వేముల వసంత్ కుమార్ (27) ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2 పరిధిలోని సీ-5 కంపెనీలో వోల్వో ఆపరేటర్గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఆన్లైన్ బెట్టింగ్కు అలవాటు పడ్డాడు. బెట్టింగ్ యాప్లో నష్టాలు రావడంతో.. ఇకనుంచి వాటి జోలికి వెళ్లవద్దని గతేడాది డిసెంబర్లో తండ్రి రవిశంకర్ మందలించాడు. రూ. 4 లక్షల వరకు అప్పు తీర్చాడు. కానీ మళ్లీ ఆన్లైన్ బెట్టింగ్కు పాల్పడిన వసంత్ కుమార్.. నష్టాలు రావడంతో ఎవరికీ చెప్పుకోలేక తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల పైప్కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.బంధువుల ఇంట్లో ఒకరు మృతి చెందడంతో.. వారిని పరామర్శించేందుకు వెళ్లి వచ్చిన దంపతులు.. కుమారుడి ఆత్మహత్యతో నిశ్చేష్టులయ్యారు. వెంటనే తేరుకుని సమీప డిస్పెన్సరీకి తరలించగా అప్పటికే వసంత్ కుమార్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రకుమార్ వివరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# సన్న వడ్లు కొనుగోలు చేయాలని బిజెపి శ్రేణుల ధర్నా



**పెద్దపల్లి టౌన్ మే 04 అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏసంగిలో సన్నవాళ్లు పండించిన రైతులకు 500 బోనస్తో కొనుగోలు చేస్తానని చెప్పి రైతులను నమ్మించి సన్న రకం వడ్లు పండించాక కనుగోలు చేయడం లేదని బిజెపి శ్రేణులు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ముందు ధర్నా నిర్వహించారు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ దుగ్యాల ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ జెకెపి సెంటర్లు ఓపెన్ చేసి నెల రోజులు గడిచిన ఇప్పటికీ ప్రభుత్వం సన్న వడ్లు ఇప్పటికీ కొనుగోలు చేయడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. అలాగే సన్న వడ్ల కి 500 ల రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని అన్నారు గత కొన్ని రోజులుగా కురిసినటువంటి వడగండ్ల వానకు పెద్దపల్లి నియోజకవర్గంలో దాదాపు 1700 ఎకరాల పంటను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ ఏ రైతుకు కూడా నష్టపరిహారం ఇవ్వలేదని ఈ సన్న వడ్లు కొనుగోలు చేయకపోవడంతో రైతులు రోజు వచ్చే మబ్బులకి గాలిలోకి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు తక్షణమే ప్రభుత్వం సన్న వడ్లు కొనుగోలు చేయాలి 500 బోనస్ వెంటనే ప్రకటించాలి లేని యెడల రైతుల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎంత పెద్ద ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉంది అని చెప్పి బిజెపి నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వెల్పుల రమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలారపు పర్వతాలు సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మేకల శ్రీనివాస్ కావేటి రాజగోపాల్ వొళ్లె తిరుపతి రాజమంతకృష్ణ ఎర్రోళ్ల శ్రీకాంత్ పదాల శ్రీధర్ ఆడెపు రమేష్ గుడ్ల సతీష్ చొప్పరి కృష్ణ కోతుల సంజీవ్ శ్రీధర్ రెడ్డి మామిడి ఉమేష్ వేణు కనుకుంట్ల స్వామి బిర్రు సదానందం శివ గాదెశి సతీష్ శివయ్య పోగుల రాజు కందుల రాజేందర్ మధుకర్ అధికారి శివ సాయి అంజి ముక్కెర కుమార్ వేల్పుల వేల్పుల శ్రీనివాస్ ఆదర్శ్ రమేష్ శ్రీనివాస్ తిరుపతి శివ హర్ష, దిలీప్,అజయ్ నాయకులు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

## నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-మే 5 నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలో రెవెన్యూ సంస్థల నిర్వహణ
-నిర్ణయిత సమయంలో యువ వికాసం అర్హుల ఎంపిక
-చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
-మే 10 వరకు ఇందిరమ్మ ఇండ్ల తుది లబ్ధిదారుల జాబితా ఎంపిక
-ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి మే 05 అక్షరం న్యూస్**
ప్రభుత్వ జారీచేసిన నిబంధనలో ప్రకారం ప్రాధాన్యత కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,భూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం పై సుల్తానాబాద్ మండలం మినహా అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ధరణి చట్టం, భూ భారతి చట్టం మధ్య వ్యత్యాసాలను స్పష్టంగా రైతులకు వివరించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో మే ఐదు నుంచి మే 19 వరకు ఎలిగేడు మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం క్రింద భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, రెవెన్యూ సదస్సులలో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో జూన్ 2 వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.కోర్టు కేసుల సమస్యలు, కుటుంబ వివాదాల సమస్యలు మినహాయించి మిగిలిన అన్ని రకాల సమస్యలను భూ భారతి చట్టం వినియోగించి పరిష్కరిస్తామని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సులో ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయో సమగ్ర రికార్డు నిర్వహిస్తున్నామని, ఆర్ఎస్ఆర్, అసైన్మెంట్ సమస్యలు, సాదా బైనామా దరఖాస్తులు, పార్ట్ - బీ సమస్యలు, ఇతర వివిధ రకాల భూ సమస్యలను భూ భారతి చట్టం ద్వారా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద మన జిల్లాలో ఆన్ లైన్ %ు% ఆఫ్ లైన్ మొత్తం కలిపి సుమారు 47 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రభుత్వం కొంత మేర సబ్సిడీ, బ్యాంకు బ్యాంకు లింకేజ్ కలిపి యువ వికాసం యూనిట్ గ్రౌండ్ చేయాల్సి ఉంటుందని, ఎన్.పి.ఏ ఉన్న దరఖాస్తుదారులు, సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్న దరఖాస్తుదారులు, గత ఐదు సంవత్సరాలలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ నుంచి యూనిట్లు పొందిన దరఖాస్తులను ముందుగా మినహాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర పట్టణ ప్రాంతాలలో అధికంగా దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తుల ధ్రువీకరణ పూర్తి చేస్తామని, రాష్ట్రం నుంచి జిల్లాకు యువ వికాసం నిధుల కేటాయింపు జరగగానే మండలాల వారీగా కేటాయింపులు చేసి అర్హుల తుది జాబితా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తయారు చేస్తామని అన్నారు గత వాన కాలం ఎటువంటి సమస్యలు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని, అదేవిధంగా యాసంగి పంట కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. యాసంగి పంట సీజన్ లో పెద్దపల్లి జిల్లాలో 3.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 13 వేల 573 రైతుల నుంచి 240 కోట్ల విలువ చేసే లక్షా 6 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, రైతులకు 154 కోట్ల ధాన్యం డబ్బులు చెల్లించామని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం కొనుగోలు లో ఉన్న సమస్యలను పరిష్కరించామని, ఇప్పటివరకు ఐదువేల మెట్రిక్ టన్నుల సన్న రకం దాన్యం కొనుగోలు చేశామని అన్నారు. జిల్లాలో ఎటువంటి డిఫాల్ట్ లేని 105 రైస్ మిల్లులకు ముందుగా ధాన్యం కేటాయింపులు చేశామని , రైస్ మిల్లర్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా చూస్తున్నామని అన్నారు. గత వాన కాలంలో ఒకరోజు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ప్రస్తుతం రెగ్యులర్ గా 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని, యాసంగి పంటలో ఉత్పత్తి బాగా వచ్చినందున కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం వస్తుందని, నాణ్యత ప్రమాణాలు ఉన్న చివరి గింజ వరకు ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకున్నామని, అవసరమైన హమాలీలను అదనంగా బీహార్ నుంచి రప్పించామని అన్నారు. అకాల వర్షాలు కురిస్తే అవకాశం ఉన్నందున ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలలో 1940 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 700 ఇండ్లు గ్రౌండ్ చేశామని, బేస్మెంట్ వరకు పూర్తి చేసుకున్న 150 ఇండ్లకు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రతి సోమవారం ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి ప్రకారం నిధులు విడుదల అవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. మే 10, 2025 వరకు జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున ( పైలెట్ ప్రాజెక్టులో మంజూరు చేసిన మినహాయించి) లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసి అందించిన లబ్ధిదారుల జాబితాను అధికారులు మరోసారి వెరిఫై చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ కమిటీ అందించిన జాబితాలో ఎవరైనాఅనర్హులు ఉంటే వారిని తొలగించి వారి స్థానంలో అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన దరఖాస్తుల ధ్రువీకరణ తర్వాత జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో మంజూరు పత్రాలు పంపిణీ చేసి గ్రౌండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు ఎక్కడైనా అనర్హులకు కేటాయించినట్టు తెలిస్తే వెంటనే వాటిని రద్దు చేసే అధికారం జిల్లా యంత్రాంగానికి ప్రభుత్వం కేటాయించిందని, ఎక్కడైనా ఎవరైనా అనర్హులకు ఇండ్లు మంజూరు అయితే అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి ప్రభుత్వం అసిస్టెంట్ ఇంజనీరు కేటాయిస్తుందని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ ప్రశ్నలకు సందేహాలకు కలెక్టర్ సమాధానం అందించారు. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

**పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**
**పెద్దపల్లి టౌన్ మే 04 అక్షరం న్యూస్**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టియుఎఫ్ఐడిసి నిధులు 5 కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణంలో అన్ని వార్డుల్లో సిసి రోడ్లు మురికి కాలువలు ప్రభుత్వ కార్యాలయాల ప్రహరీ గోడల వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ పరిశీలించారు ఈసందర్భంగా కమిషనర్ గారు పలు వార్డుల్లో ప్రజల సమస్యలు పరిష్కరించడం జరిగింది అనంతరం కమిషనర్ మాట్లాడుతూ గుత్తేదారులు పనుల్లో వేగం పెంచాలని సీసీ రోడ్లు పూర్తి అయిన తరువాత 21 రోజులు రోడ్లపై మట్టితో కట్టలు కట్టి నీరు నిల్వ ఉంచాలని అన్నారు ఇంక పలు వార్డులో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు వేసవి కాలం దృష్ట్యా పట్టణ ప్రజలు మంచినీటిని వృధా చెయ్యకుండా పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేసారు ఏ వార్డులో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే మున్సిపల్ టోల్ ఫ్రీ నంబర్ 63031 27484 కాల్ చేసినట్లయితే మీ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు అమృత్ 2 ద్వారా అమర్ నగర్ నుండి ఆర్టీఓ ఆఫీస్ వరకు నిర్మిస్తున్న మంచినీటి పైపు లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్,వర్క్ ఇన్స్పెక్టర్లు అనిల్,వాణి మరియు వార్డు ఆఫీసర్లు శ్రీనివాస్ అరవింద్ యశ్వంత్ సంజీవ్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ షాక్ వల్లే లైరా దేవీ జాతరలో తొక్కిసలాట జరిగిందా?

**పనాజీ:** గోవాలోని లైరా దేవి ఆలయ జాతరలో జరిగిన తొక్కిసలాటలో ఆరు మంది మృతిచెందారు. మరో 50 మంది గాయపడ్డారు. శిర్గావ్‌లోని ఆ ఆలయంలో ఇంతకీ ఏం జరిగిందో తెలుసుకుందాం. శనివారం తెల్లవారు జామున సుమారు 4 నుంచి 4.30 నిమిషాల మధ్య ఆలయంలో భక్తులు ఒక్కసారిగా ఒకరిపై ఒకరు తోసుకున్నారు. అర్ధరాత్రి అగ్నిదివ్య అనే కార్యక్రమం జరిగిన తర్వాత తొక్కిసలాట చోటుచేసుకున్నది.జాతరలో భాగంగా ఆలయ సమీపంలోని అగ్నిగుండం చుట్టూ భక్తులు తిరుగుతూ తమ కోర్కెల్ని చెప్పుకుంటారు. అగ్ని దివ్య చుట్టు తిరగడం ఇక్కడ సంప్రదాయం. ఇక కొందరు ఆ నిప్పుల కుప్ప మీద నడుస్తారు కూడా. అయితే తొక్కిసలాట జరిగిన సమయంలో.. భక్తులు అక్కడే ఉన్నారా లేదో స్పష్టంగా తెలియదు. కానీ జనం కిక్కిరిసిపోవడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

తొక్కిసలాట సమయంలో భక్తులు ఒకర్ని ఒకరు తొసుకుంటూ వెళ్లే ప్రయత్నం చేశారు. జనాన్ని నియంత్రించే వ్యవస్థ లేకపోవడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు భావిస్తున్నారు. బహుశా ఎలక్ట్రిక్ షాక్ వల్ల జనం తొక్కిసలాటకు గుర్రై ఉంటారని సీఎం ప్రమోద్ సావంత్ పేర్కొన్నారు. కానీ సీఎం వ్యాఖ్యలకు ఎటువంటి నిర్ధారణ జరగలేదు. పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి గాయపడ్డవారిని గోవా మెడికల్ కాలేజీ, నార్త్ గోవా జిల్లా ఆస్పత్రికి తరలించారు.గోవాలో లైరా దేవి జాతర చాలా ఫేమస్. ప్రతి ఏడాది ఏప్రిల్ నుంచి మే నెల మధ్యలో లైరా దేవి జాతర నిర్వహిస్తారు. పార్వతీదేవికి ప్రతిరూపంగా లైరాదేవిని కొలుస్తారు. గోవా జానపద సంస్కృతిలో ఏడుగురు అక్కాచెల్లెల్లలో లైరా దేవి ఒకరు. ఈ జాతరలో పాల్గొనేందుకు గోవాతో పాటు మహారాష్ట్ర, కర్నాటక నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో వస్తుంటారు.గోవాలో విషాదం చోటుచేసుకున్నది. శిర్గావ్‌లోని లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. దీంతో ఆరుగురు భక్తులు మృతిచెందగా, మరో ఆల యంలో తొక్కిసలాట.. ఆరుగురు మృతి, 50 మందికి తీవ్రగాయాలు తిరువనంతపురం: గోవాలో విషాదం చోటుచేసు కున్నది. శిర్గావ్‌లోని లైరాదేవి ఆలయంలో తొక్కిసలాట జరిగింది. దీంతో ఆరుగురు భక్తులు మృతిచెందగా, మరో 50 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. లైరా దేవి ఆల యంలో ఏటా వైశాఖ శుద్ధ పంచమి రోజు వైభవంగా జాతర జరుగుతుంది. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట చోటు చేసుకున్నది. ఆలయ సిబ్బంది, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని హుటాహుటిన దవాఖానకు తరలించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. కాగా, తొక్కిసలాట జరగడానికి గల కారణాలు





ఇంకా తెలియరాలేదు. అయితే ప్రాథమిక సమాచారం మేరకు అధికసంఖ్యలో భక్తులు రావడంతోపాటు వారిని నియంత్రించడానికి సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.

# అది యూరిన్ కాదు అమృతం..

## పరేష్ రావల్ దారిలోనే అను అగర్వాల్



'శంకర్ దాదా ఎంబిబిఎస్', 'శంకర్ దాదా జిందాబాద్' సినిమాలతో తెలుగు ప్రేక్షకులకి దగ్గరైన పరేష్ రావెల్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఆయన శంకర్ దాదా ఎంబీబీఎస్ చిత్రంలో ఎంతగా అలరించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తెలుగులోనే కాకుండా పరేష్ రావల్ హిందీలోను చాలా సినిమాలు చేశారు. అయితే పరేష్ రావల్ ఈ మధ్య ఓ ఇంటర్వ్యూలో షాకింగ్ కామెంట్స్ చేసి హాట్ టాపిక్ అయ్యాడు. తన మోకాలికి గాయం అయ్యిందని, దాని నుంచి కోలుకోవడానికి తాను యూరిన్ తాగినట్టు చెప్పుకొచ్చాడు. బాలీవుడ్ స్టార్ హీరో అజయ్ దేవగన్ తండ్రి, సీనియర్ స్టంట్ డైరెక్టర్ వీరూ దేవగన్ సలహాతో యూరిన్ తాగినట్లు పరేష్ పేర్కొనగా, ఈ విషయం విని అందరు నోరెళ్లపెట్టారు.యూరిన్ తాగడం ఆరోగ్యానికి మంచిది కాదని, అలాంటి పని ఎవరు చేయొద్దంటూ వైద్యులు చెప్పుకొచ్చారు. అయితే పరేష్ రావెల్ బాటలో ఇప్పుడు అను అగర్వాల్ నడిచిందట. ఆయన వ్యాఖ్యలకి మద్దతుగా ఈమె చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. తాను కూడా యూరిన్ తాగినట్లు హీరోయిన్ అను అగర్వాల్ తెలిపారు. బాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా ఆషికి చిత్రం 1990లో విడుదల కాగా, ఆ సినిమాకు ప్రేక్షకులు ఎంతో మంది ఫిదా అయ్యారు. అందులో అను అగర్వాల్ హీరోయిన్. ఈ సినిమాతో ఆమె మంచి పేరు తెచ్చుకుంది. అయితే తాను యారిన్ తాగడం గురించి మాట్లాడుతూ.. యూరిన్ తాగడం యోగాలో ఒక ముద్ర అని చెప్పుకొచ్చారు. యూరిన్ తాగడం వల్ల ముఖం మీద ముడతలు పోతాయని ఆవిడ పేర్కొన్నారు. చాలా మందికి యూరిన్ తాగడం వల్ల వచ్చే ప్రయోజనాలు తెలియదు. తెలిసినా నిర్లక్ష్యం వహిస్తున్నారో%౯% లేదంటే అవగాహన లేదో తెలియదు కాని యూరిన్ తాగడాన్ని ఆమ్రోలి అంటారు. ఇది యోగాలో ఒక ముద్ర కాగా, దానిని నేను ప్రాక్టీస్ చేశారు. మనం యూరిన్‌లో కొంత తీసుకుంటే మంచిది. యాంటీ ఏజింగ్ విషయంలో హెల్ప్ అవుతుంది. వ్యక్తిగతంగా నాకు ఆరోగ్య పరంగా ఎంతో ప్రయోజనం చేకూర్చింది" అని చెప్పారు. అయితే వైద్యులు తాగొద్దంటున్నారు కదా అని అడగ్గా.. సైన్స్ ఎప్పటిది? 200 ఏళ్ళు?? యోగా 1000 ఏళ్ల నుంచి ఉంది.

# కుటుంబ నియంత్రణలో మగాళ్ల వెనకడుగు

## జిల్లా వ్యాప్తంగా 0.7 శాతం మందే ముందుకు

## పతులకు కు.ని వద్దంటున్న సతులు

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

ప్రతి దాంట్లో లేడీసే ఫస్ట్.. అని ఏ సందర్భంలో అన్నారో గానీ, ప్రేమ, ఆప్యాయతలు చూపించడంతో పాటు కుటుంబం లాంటి సమాజాన్ని కాపాడటంలోనూ నారీమణులే ముందుంటున్నారు. కుటుంబ నియంత్రణలో మహిళలే కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రస్తుతమున్న ఆర్థిక, సామాజిక అవసరాలకు అనుగుణంగా ఇద్దరు పిల్లలే ముద్దు..ఆ తరువాత వద్దు అంటూ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సల్లో పురుషులకంటే అతివలే అధికంగా ఉన్నారు. వైద్యులు భార్యాభర్తలిద్దరికి కౌన్సెలింగ్ ఇచ్చినా కూడా పురుషులు ఈ విషయంలో ముందుకు రావ డం లేదు. మరోవైపు కొందరు మహిళలు తమ భర్తలకు శస్త్ర చికిత్స వద్దంటూ తమకు మాత్రమే చేయాలని చెబుతున్నారు. జిల్లాలోని సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆసుపత్రిలో గతేడాది జనవరి నుంచి నేటి వరకు 325 కు.ని ఆపరేషన్లు నిర్వహించగా, అందులో ఒక్కరంటే ఒక్కరూ కూడా పురుషులు లేకపోవడం గమనార్హ ం.

ఒక్కశాతం కూడా లేరు.. కుటుంబ నియంత్రణకోసం భార్యాభర్తలు ముఖ్యంగా రెండు పద్ధతులను అనుసరిస్తుంటారు. అందులో మొదటిది ఒక బిడ్డ పుట్టిన తరువాత ఆ బిడ్డకు సరైన పోషకాలు అందించిన అనంతరం మొదటి బిడ్డకు రెండో బిడ్డకు మధ్యలో రెండు నుంచి మూడేండ్ల గ్యాప్‌ను టెంపరరీ పద్ధతిగా పేర్కొంటారు. ఒక్కరూ లేదా ఇద్దరు సంతానం కలిగిన తరువాత శాశ్వతంగా పిల్లలు వద్దనుకునే దంపతులకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేస్తుండటం గమనార్హం. మహిళలకు ట్యూబెక్టమీ, పురుషులకు వాసెక్టమీ శస్త్ర చికిత్సల ద్వారా కుటుంబ నియంత్రణ చేస్తారు. ముందుగా భార్యాభర్తలకు కౌన్సెలింగ్ ఇచ్చిన తరువాత ఇద్దరిని వైద్యులు ఒప్పిస్తారు. భార్యాభర్తలిద్దరూ కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స చేసుకోవాలని సూచిస్తారు. చాలా మంది పురుషులు కుటుంబ నియంత్రణకు ముందుకు రావడం లేదు. తమ భర్తలకు కుటుంబ నియంత్రణ వద్దని తానే చేసుకుంటానని చాలా మంది భార్యలు కుటుంబ నియంత్రణకు ముందుకొస్తున్నారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా గతేడాది మార్చి నుంచి ఇప్పటివరకు హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 9,626 కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించగా వారిలో 9552 మంది మహిళలు కు.ని ఆపరేషన్లు చేయించుకున్నారు. కేవలం 74 మంది పురుషులు మాత్రమే కుటుంబ నియంత్రణ చేయించుకున్నారు. ఏడాది కాలంలో కనీసం ఒక్కశాతం పురుషులు కూడా శస్త్రచికిత్స చేయించుకోలేదు. జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు, కింగ్‌కోటీలోని జిల్లా ఆసుపత్రితో పాటు నిలోఫర్, పేట్లబుర్జ్, సుల్తాన్‌బజార్ మెటర్నిటీ ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రుల్లో సైతం కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. పురుషులకు నిర్వహించే కుటుంబ నియంత్రణలో చర్మాన్ని కత్తిరించకుండా(నో స్కల్‌పెల్) తేలికపాటి శస్త్ర చికిత్సను అందుబాటులోకి తెచ్చారు. ఈ విషయం తెలియక చాలా మంది పురుషులు అపోహలకు గుర్రై కు.ని ప్రభావం తీవ్రంగా ఉంటుందని భావిస్తున్నారు. మరోవైపు తమ కుమారుడికి కు.ని చేస్తే తమ వంశం పరువు పోతుందనే భ్రమలో చాలా మంది తల్లిదండ్రులు అపోహలకు గురవుతున్నారు. అవగాహన పెంచుకోండి.. జీవన ప్రమాణాలు రోజురోజుకు మారుతున్న తరుణంలో పిల్లల విషయంలో భార్యాభర్తలు ప్లానింగ్ చేసుకోవడం ముఖ్యం. చిన్న కుటుంబం చింతలేన్ని కుటుంబమనే నినాదంతో ముందుకుసాగాలి. కుటుంబ నియంత్రణలో ఎలాంటి అపోహలు లేకుండా మహిళలతో పాటు పురుషులు కూడా ముందుకు రావాలి. చదువుకున్న పురుషులు సైతం ఈ విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. సమాజానికి మంచి చేయాలనే లక్ష్యంతో ముందుకు రండి.

# ఆన్‌లైన్ స్నేహమా.. ఆలోచించు మిత్రమా!

## స్నేహమంటూ నమ్మించి వ్యాపారిని బురిడి కొట్టించిన యువతి

## రూ.33 లక్షలతో పరారీ..



**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

కొత్త స్నేహితుల కోసం ఆన్‌లైన్‌లో వెతుకుతున్నారా నిండా మునగడం ఖాయం. ఫ్రెండ్‌షిఫ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన వెబ్‌సైట్లు, యాప్‌లోకి వెళ్లి ముక్కూమొహం తెలియని వారితో స్నేహం చేస్తే అసలుకే మోసం వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉంటాయని సైబర్ నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే సైబర్‌నేరగాళ్లు ఉద్యోగాలు, స్టాక్ ట్రేడింగ్, పెండ్లిళ్లు, ఇన్సూరెన్స్, రుణాలంటూ వివిధ రకాలుగా నమ్మించి మోసం చేస్తున్న విషయం తెలిసిందే.తాజాగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ఫ్లాట్‌ఫామ్స్‌పై ఫైండ్ న్యూ ఫ్రెండ్స్ ఇన్ ఆన్‌లైన్ అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఈ ప్రకటనలు చూసి కొందరు నిజమని నమ్మేస్తున్నారు. అందులోనూ అందమైన అమ్మాయిల ఫొటోలు పెట్టుకొని సైబర్‌నేరగాళ్లు పరిచయాలు చేసుకుంటున్నారు. స్నేహం పెరిగిన తరువాత అమ్మాయిల్లా మాట్లా డుతూ మోసాలకు తెరలేపుతున్నారు. మొదట్లో ఇలాంటి మోసాలు చాలా జరిగేవి. అయితే వీటిపై అవగాహన పెరగడంతో చాలా మంది ఆ స్నేహాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఇటీవల తిరిగి ఈ తరహా మోసాలు ప్రారంభమ య్యాయి.33 లక్షలు కొట్టేసింది..!మీర్‌పేట్‌కు చెందిన ఒక వ్యాపారి ఫేస్‌బుక్ బ్రౌజ్ చేస్తుండగా ఫైండ్ న్యూ ఫ్రెండ్ ఇన్ ఆన్‌లైన్ అనే ప్రకటన కన్పించింది. దానిని క్లిక్ చేయడంతో యాప్ డౌన్‌లోడ్ అయ్యింది.

యాప్ డౌన్‌లోడ్ కాగానే రాశి పేరుతో ఒక యువతి కాంటాక్టు అయ్యింది. 15 రోజుల పాటు బాగానే మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య స్నేహం బలపడింది. ఆ తరువాత ఆ యువతి తనకు అర్జెంట్‌గా డబ్బు అవసరముందని, తన ఆస్తిని అమ్మకానికి పెట్టానని, దానిని అమ్మగానే డబ్బు ఇస్తానంటూ నమ్మించింది. వారం పది రోజులకోసారి డబ్బులు అడుగుతూనే మరోవైపు స్నేహం కొనసాగిం చింది.ఇలా 2024 ఆగస్టు నుంచి 2025 ఏప్రిల్ వరకు డబ్బులు అవసరమున్నాయంటూ నమ్మిస్తూ 8 నెలల్లో రూ. 33.12 లక్షలు కాజేసింది. అయితే డబ్బులు లేవనప్పుడల్లా యువతి అలిగినట్టు నటించడంతో ఎక్కడ స్నేహం కట్ చేస్తుందోనని భయపడిన బాధితుడు అడిగినప్పుడల్లా డబ్బులు ఇచ్చాడు. అయినా ఈ నగదు అప్పుగా ఇచ్చానని.. తిరిగి వస్తుందన్న భ్రమలో ఉన్నాడు.తీరా తీసుకున్న నగదు ఇవ్వాలని యువతిని కోరగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది.

ఈ విషయమై బాధితుడు ఆరా తీయగా పక్కా స్నేహం ముసుగులో నగదు కాజేసిందని గుర్తించి రాచకొండ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# భద్రత లేని భాగ్యనగరి.. కుటుంబంతో కలిసి స్వేచ్ఛగా బయటకు వెళ్లలేని పరిస్థితులు!

**భద్రతను గాలికొదిలిన సర్కారు**

**పూటకోచోట అఘాయిత్యాలు**

**కుటుంబంతో ఉన్న యువతిని వెంబడించి వేధించిన అకతాయిలు**

**'నన్నే నీ భర్తనుకో.. ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ భర్త ఎదుటే భార్యకు వేధింపులు.. బీరు బాటిళ్లు పట్టుకొని అటకాయింపు**

**బేగంపేట నుంచి రహ్మత్‌నగర్ వరకు వెంటపడి భర్తపై దాడి**


**ముగ్గురి అరెస్ట్ .. మధురానగర్ ఠాణాలో కేసు నమోదు**

**హైదరాబాద్: (అక్షరంన్యూస్)**

నిన్నమొన్నటి దాకా మహిళలవైపు కన్నెత్తి చూడాలంటేనే వణికిన నగరం.. ఇప్పుడు ఆకతాయిల వేధింపులతో నిత్యం వార్తల్లో నానుతున్నది. షీ–టీముల నిఘా, పటిష్ట భద్రతావ్యవస్థతో మహిళల రక్షణకు కొత్త అర్థం చెప్పిన హైదరాబాద్.. ఇప్పుడు అభద్రతతో తల్లడిల్లుతున్నది. కుటుంబంతో కలిసి బయటకు వచ్చిన ఓ మహిళను ఆకతాయిలు వేధించారు. ఇంటివరకు వెంబడించారు. అడ్డొచ్చిన భర్తపై బీరుబాటిళ్లతో దాడి చేశారు. పోలీసులు వస్తారేమోనన్న జంకు లేదు. కుటుంబ సభ్యులున్నారన్న వెరపు లేదు. అంతా తమ రాజ్యం అన్నట్టే చెలరేగిపోయారు. చివరికి కుటుం బం ఫిర్యాదుతో ముగ్గురిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఆ ఆకతాయి మూకకు అంత ధైర్యం ఎక్కడినుంచి వచ్చింది? కామాంధులు బరితెగించేదాకా మన భద్రతావ్యవస్థ ఏం చేస్తున్నట్టు? ఏడాదిన్నరలో శాంతిభద్రతలు ఎందుకింతలా చట్టుబండలయ్యాయి? హత్యలు, అఘాయిత్యాలతో విశ్వనగరానికి రక్తపుమరకలెందుకు అంటుతున్నయ్? భాగ్యనగరి ఇలా అభద్రనగరిగా మారిపోయిందేమి?

హైదరాబాద్‌లో కామాంధులు బరితెగించారు. భర్త ఎదుటే భార్యను వేధించారు. 'నన్నే నీ భర్త అనుకో.. నీ ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ దారికి అడ్డంగా నిలబడి బీరు బాటిళ్లతో బెదిరించారు. భర్త, మరిది, ఆడపడుచుతో కలిసి పబ్‌కు వెళ్లి ఇంటికి తిరిగొస్తుండగా యువతిని వెంబడించారు. దౌర్జన్యానికి దిగి ఫోన్లతోపాటు బైక్‌ను లాక్కొని దాడికి పాల్పడ్డారు. బాధిత కుటుంబం డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయడంతో ముగ్గురు కామాంధులను కటకటాల్లోకి నెట్టారు పోలీసులు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలుకు చెందిన ఒక యువతి (29) తన భర్త, మరిది, ఆడపడుచుతో కలిసి రహ్మత్‌నగర్‌లోని తమ బంధువుల ఇంటికి వచ్చారు. గురువారం సాయంత్రం ఆ యువతి తన భర్త, మరిది, ఆడపడుచు, తమ బంధువుల స్నేహితుడితో కలిసి బేగంపేటలోని క్లబ్–8 అనే పబ్‌కు వెళ్లారు. అనంతరం రాత్రి 11.40 గంటల సమయంలో పబ్ నుంచి బయటకు వస్తుండగా కామాంధులు అడ్డగించారు. తాను భర్తతో కలిసి వచ్చానని యువతి చెప్పగా.. 'నన్నే నీ భర్త అనుకో.. ఫోన్ నంబర్ ఇవ్వు' అంటూ వేధించారు. బీరు బాటిళ్లు చేతబట్టుకొని బెదిరించారు. బేగంపేట నుంచి రహ్మత్‌నగర్‌లోని ఇంటికొచ్చే వరకూ దారిపొడవు నా ఆ కామాంధులు వెకిలిచేష్టలతో వెంబడిస్తూ వేధించారు. అనంతరం యువతిని ఇంట్లో దిగబెట్టిన ఆమె భర్త.. తన స్నేహితుడ్ని డ్రాప్ చేయడానికి మాదాపూర్ వెళ్తుండగా.. ఆ ముగ్గురు వ్యక్తులు ఎస్‌ఆర్‌నగర్ మెట్రోస్టేషన్ వద్ద అడ్డగించి దాడికి పాల్పడ్డారు. వారు ప్రయాణించే బైక్‌తోపాటు ఫోన్లను బలవంతంగా లాక్కున్నారు. డయల్ 100 ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. డీ సంపత్ (28), సందీప్ (28), ఉమేశ్ (28)లను అరెస్టు చేశారు.

కట్టుకున్నోడే కడతేర్చాడు! బీ పిల్లల్లేరని, ఆస్తి తగాదాలతో నిత్యం వేధింపులు.. తమకు సంతానం లేకపోవడంపై కుటుంబ సభ్యుల నుంచి సూటిపోటి మాటలు, దానికితోడు అన్నదమ్ములతో ఆస్తి తగాదాలు.. అన్నింటికీ భార్యే కారణమని భావించిన భర్త ఆమెను కడతేర్చాడు. ఇంట్లోనే ఉరివేసి తాళం వేసుకుని వెళ్లిపోయాడు. వారం తర్వాత తాళం పగులగొట్టిన పోలీసులకు ఇంట్లో కుళ్లిపోయిన స్థితిలో మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించి సీఐ నీలం రవి, ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. కొడిమ్యాలకు చెందిర అవుదుర్తి మహేందర్‌కు, గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన మమత(35)తో 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి పిల్లలు లేరు. ఉపాధి కోసం మమత, మహేందర్ కరీంనగర్‌లో అద్దెకు ఉంటున్నారు. గత సంవత్సరం కాలంగా అత్త, మామలు వజ్రవ్వ, లక్ష్మణ్, మరుదులు అనిల్, వెంకటేశ్‌లతో మమతకు వేధింపులు ఎక్కువయ్యాయి. మహేందర్ కూడా వారికి వంతపాడటం ప్రారంభించాడు. ఆస్తి తగాదాతోపాటు సంతానం లేదంటూ మానసికంగా వేధిస్తూ వచ్చారు. ఈ క్రమంలో మహేందర్ తన భార్యను చంపాలని నిర్ణయించుకుని, గత నెల 26న ఆమెను కొడిమ్యాలలోని తమ ఇంటికి తీసుకొచ్చాడు. ఇంట్లో తాడుతో



మెడకు ఉరి వేసి హత్య చేశాడు. సాయంత్రం మమత కనపడడం లేదంటూ వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. దీంతో గత నెల 28న కరీంనగర్‌లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో మమత తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. మహేందర్‌ను, అతని తల్లిదండ్రులను మమత గురించి నిలదీయగా దాటవేసే ప్రయత్నం చేశారు. అనుమానంతో శుక్రవారం కొడిమ్యాలలోని ఇంటి తాళాలు పగులగొట్టి చూడగా మమత మృతదేహం ఉన్నది. ఘటనా స్థలాన్ని డీఎస్పీ రఘుచందర్, సీఐ, ఎస్ఐ పరిశీలించి మృతదేహన్ని జగిత్యాల దవాఖానకు తరలించారు. మమత తల్లి రాచకొండ పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహేందర్‌తోపాటు వారి తల్లిదండ్రులు, ఇద్దరు తమ్ముళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

## దేశభక్తి, సామాజిక సమరసత, సాంస్కృతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి..

**జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు**

చొప్పదండి /కరీంనగర్,మే 05 (అక్షరం న్యూస్)

చొప్పదండిలోని సిద్దార్థ హై స్కూల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రామడుగు, కొత్తపల్లి ఖండల ప్రారంభిక్ శిక్షా వర్గ విజయవంతంగా ముగిసింది. ఈ వర్గలో స్వయంసేవకులకు దేశభక్తి, క్రమశిక్షణ, బౌద్ధిక్ మరియు శారీరక్ అంశాలపై శిక్షణనిచ్చారు.వర్గ ముగింపు సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు పట్టణ ప్రముఖులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ దేశభక్తి, సామాజిక సమరసత, కుటుంబ విలువలు, సాంస్కృతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.సంఘ్ కార్యక్రమాల ప్రాముఖ్యతను, దేశభక్తి, శీలవంతమైన వ్యక్తిత్వ నిర్మాణంలో శిక్షా వర్గ ల పాత్రను వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్,జిల్లా ప్రచార ప్రముఖ్ గీకురు శ్రీనివాస్, వర్గ కార్యవాహ దీకొండ అన్వేష్, రామడుగు ఖండ కార్యవాహ డబుల్కార్ ప్రవీణ్,చేపూరి సత్యనారాయణ, ఓరుగంటి విష్ణువర్ధన్,గుండేటి శివశంకర్ , జగన్నాథం వినయ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## 6న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

**ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5 (అక్షరంన్యూస్)

డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం వారి ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-%×%, ఖమ్మం %-××%, సత్తుపల్లి లకు సంబంధించిన వివిధ గంజాయి/డ్రగ్స్ కేసులలో పట్టుబడిన (18) ద్విచక్ర వాహనాలను మే 6న ఉదయం 11.00 గంటలకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఖమ్మం-%×%, టీడీపీ ఆఫీస్ రోడ్, ఖమ్మం నందు "ఎక్కడ ఉంది అలాగే" పద్దతిలో వేలం నిర్వహించనున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి గల వారు ప్రొహిబిషన్ %ం% ఎక్సైజ్ స్టేషన్ ఖమ్మం-%×% నందు గల వాహనాలను పరిశీలించి వేలంలో ఈఎండి ధరావత్తు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని, వేలంలో వాహనం పొందిన వారు మొత్తం డబ్బులు జి.ఎస్.టి.తో కలిపి చెల్లించాల్సి ఉంటుందని, వేలంలో వాహనం పొందని వారికి వేలం తర్వాత వారు కట్టిన ఈఎండి తిరిగి చెల్లించబడుతుందని, నిబంధనలకు సంబంధించి తుది నిర్ణయం డ్రగ్ డిస్పోజబుల్ కమిటీ, ఖమ్మం వారిదని డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


## వైరా మండలం యాదవ సంఘం యూత్ అధ్యక్షుడిగా తోటకూర వీరబాబు యాదవ్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 5/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండల యాదవ సంఘం యూత్ అధ్యక్షుడిగా కూరాకుల నాగభూషణం చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకుంటున్న తోటకూర వీరబాబు యాదవ్‌కు పలు పెద్దలుఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోవర్ధనగిరి మాజీ సర్పంచ్ కు ఘన నివాళులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్) మే 05: వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై కోమల్ల టోల్ ప్లాజా వద్ద ఆదివారం జరిగినరోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గోవర్ధనగిరి మాజీ సర్పంచ్ ముప్పిడి యాదగిరి మృత దేహానికి పలువురు నాయకులు సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కోళ్ల రవి గౌడ్,, కంసాని మధుసూదన్ రెడ్డి, నామాల బుచ్చయ్య, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, మాజీ ఎంపీపీ రవి కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ



వైస్ చైర్మన్ ముసపట్ల విజయ్ పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో ఉన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# స్వర్ణకారుల దీక్ష విరమణ



రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/మే-05(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రంలో జగదాంబ జ్యువెలరీ మాల్ కు అనుమతి ఇవ్వొద్దని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టి 12వ రోజుకు చేరుకోవడంతో.సోమవారం సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి స్వర్ణకారుల దీక్షలో పాల్గొన్నారు. సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తుల పొట్ట మీద కొట్టే కార్పోరేట్ స్థాయి జువెలరీ షాపు కు అనుమతి ఇవ్వద్దని ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో స్వర్ణకారులు చేస్తున్న నిరసన దీక్షకు మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధంగా మనదేశంలో ఎవరు ఎక్కడైనా వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ ఉంది కాని, ఇక్కడ ఉన్న వారి పొట్ట మీద కొట్టే పని చేయకూడదన్నారు. న్యాయబద్ధమైన స్వర్ణ కారుల డిమాండ్ వలన రాష్ట్రంలో ఉన్న స్వర్ణకారులు అందరికీ మేలు జరుగుతుందనితెలిపారు,త కున్న పరిధిలో సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని వెల్లడించారు తదుపరి బాలయ్య మాట్లాడుతూఈ మాల్ ప్రారంభమైతే మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున దయచేసి అధికారులు రాజకీయ నాయకులు మాకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ కుల వృత్తులు చేసే వారిని ఆదుకుంటామని భరోసా కల్పించి మాట తప్పిందన్నారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు.కేకే చొరవతో నిరసన దీక్షను విరమిస్తున్నట్టు తెలియజేశారు. తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, స్వర్ణకారుల సంఘం పట్టణ శ్రీనివాస్, సంతోష్, భాస్కర్,అమర్,రవి బ్రహ్మం, ఈశ్వరయ్య, జగన్నాథం,సత్యనారాయణ, శ్రీనివాస్,హనుమయ్య,రమణ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఎకరం మామిడి తోటకు 50వేల నష్టపరిహారం ఇవ్వాలన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి..**



కరీంనగర్/చిగురుమామిడి మే 05 (అక్షరం న్యూస్)

అకాల వర్షాలకు మామిడి తోటల కాయలు నేలరాలి రైతంగం తీవ్రంగా నష్టపోయిందని, కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తూకం వేసి తరలించాలని,బాధిత రైతులను తక్షణమే ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం,గునుకులపల్లె,

గాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న మామిడి తోటలను,తడిసిన వరి ధాన్యాన్ని,మొక్కజొన్న పంటలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పరిశీలించి బాధిత రైతులకు ధైర్యం చెప్పారు.పంట చేతికి వచ్చే సమయంలో మామిడి రైతులు నష్టపోయారని కొత్త శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని అన్ని గ్రామాల్లో గాలివాన బీభత్సవం సృష్టించిందని దీంతో పలు గ్రామాల్లోని విద్యుత్ స్తంభాలు విరిగిపోయయని,ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని గుర్తు చేశారు.ముదిమణిక్యం గ్రామంలో జక్కుల రవి,జక్కుల మహేష్ లకు చెందిన దాదాపు 10ఎకరాల మామిడి తోటలో కాయలు గాలివానకు పూర్తిగా నేలరాలాయి.గాగిరెడ్డిపల్లి గ్రామంలో మాజీఉపసర్పంచ్ అన్నాడి నరసింహారెడ్డికి చెందిన దాదాపు 150చెట్ల మామిడికాయలు పూర్తిగా నేలరాలా రాలాయి.దేవనూరి సదానందం,అనిల్ కుమార్ ల మామిడి తోటలోని కాయలు గాలివానకు రాలిపోయాయి. గుణుకులపల్లి గ్రామానికి చెందిన కరివేద కిషన్ రెడ్డి మూడు ఎకరాల తోట,కూన రామస్వామి,ఉప్పుల భూపతిరెడ్డిల తోటలోని కాయలు నేలమట్టమయ్యాయి.బాధిత రైతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మామిడి అంజయ్యలు పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నష్టపోయిన మామిడి రైతులకు ఎకరానికి 50వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి తరలించాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,తాజా మాజీ సర్పంచులు జక్కుల రవీందర్,సన్నీల్ల వెంకటేష్, మాజీఉపసర్పంచ్ లు అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, అన్నాడి నరసింహారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నివసిస్తున్న వలసదారులను పంపించేయాలి..

- **ఎస్సై, తాసిల్దార్ బిజెపి వినతి..**
- **తల్లాడ బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు**






ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5 /తల్లాడ (అక్షరంన్యూస్)

జిల్లాలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాల వలసదారులను గుర్తించి వారివారి దేశాలకు పంపించాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు

చల్లా నాగులు తాసిల్దార్ ఎస్ఐలకువినతిపత్రాలను సమర్పించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు పిలుపుమేరకు జిల్లాలోని

అన్ని మండల కేంద్రాల్లో పోలీసుశాఖతో పాటు పరిపాలనశాఖలకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ పాకిస్తాన్ మద్ధతుతో దేశంలో అక్రమంగా ఆశ్రయం పొందిన ఉగ్రవాదులు గత నెల కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతాల్లో ఉగ్రదాడికి పాల్పడి 26మందిని పొట్టన పెట్టుకున్న సంఘటన బాధాకరమన్నారు. ఆ దాడితో దేశం స్తంభించిందని, ఉగ్రచర్యలను తిప్పికొట్టేందుకు దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే పలు కఠిన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, ఉగ్రవాదాన్ని రూపుమాపేందుకు రక్షణ శాఖకు పలు బాధ్యతలు అప్పగించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే దేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ దేశాలకు చెందిన వలసదారులను చేధించి వారి దేశాలకు పంపించాలని చేసిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని తల్లాడ పలు ప్రాంతాల్లో నివసిస్తున్న ఇతర దేశాలకు చెందిన వారిని కార్డన్ సెర్చ్ నిర్వహించి గుర్తించాలని కోరారు. హెూం మంత్రిత్వ శాఖ ఉత్తర్వు నెంబర్ 25022/28/2025%-%ఎఫ్.ఐ, ఫారినర్స్ యాక్ట్‌లను పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు రాయల రమేష్, గొల్లమండల నరేష్, సంగీతం సాయి చంద్, చల్లా రాము, పులి వెంకటేశ్వర్లు, రామారావు ,వెంకటయ్య , వేము అశోక్ తదితరులు పాల్గొన్నారు,

# డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను విజయవంతం చేద్దాం

### హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపు

కరీంనగర్/చిగురుమామిడి/మే 05(అక్షరం న్యూస్)
చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర గోడ పత్రిక ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా కంది తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన పోరుయాత్ర హుస్నాబాద్ నియోజకవర్గం లోని గత కొన్ని రోజులుగా భీమదేవరపల్లి,సైదాపూర్ మండలాలను లో డ్రగ్స్ నిర్మూలన పోరి యాత్రను విజయవంతం చేసుకుని చిగురుమామిడి మండలంలోని అన్ని గ్రామాలకు డ్రగ్స్ పై అవగాహన కల్పించడం కోసం ఒక మహోత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ నాయకులకు అభినందనలు తెలిపారు అదేవిధంగా మన చిగురుమామిడి లోని అన్ని గ్రామాలలో ఉన్న మహిళ లు మరియు ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా పాల్గొని ఈ డ్రగ్స్ నిర్మూలన పోరి యాత్రలో భాగస్తులు కావాలని కోరారు.ఈ డ్రగ్స్ తీసుకోవడం వల్ల విద్యార్థులు యువతి,యువకులు



శారీరకంగా, మానసికంగా ,సామాజికంగా నష్టపోతు తల్లిదండ్రుల కష్టాలను గుర్తించకుండా చిన్నతనంలోనే ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.డ్రగ్స్ తో పాటు ఆన్లైన్ బెట్టింగ్స్,లోన్ యాప్స్ తదితర అంశాలను వివరించుటకు గ్రామంలోకి వస్తున్నటువంటి జేఏసీ నాయకులు, మహిళా సంఘాల తో పాల్గొని చిగురుమామిడి మండలాన్ని డ్రగ్స్ నిర్మూలన మండలం గా చేయాలని తెలంగాణ రాష్ట్రములోనే ఆదర్శ మండలంగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, లక్ష్మారెడ్డి సిపిఐ నాయకులు, లక్ష్మీ సిపిఐ నాయకురాలు ,,చిట్టిమల్ల రవీందర్,పోటు మల్లారెడ్డి, ఏపిఎం మట్టెల సంపత్, సీసీలు సత్యనారాయణ వెంకటమల్లు, వెంకటేశ్వర్లు మండల సమాఖ్య నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం

**ఒకరికి తీవ్ర గాయాలు**



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(, అక్షరం న్యూస్ ) మే05: రోడ్డు ప్రమాదంలో మోటారు సైకిల్ వెనుక కూర్చున్న మహిళ అక్కడికక్కడే దుర్మరణం చెందిన సంఘటన వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై గోవర్ధనగిరి దర్గా సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని కోమల్ల గ్రామానికి చెందిన మట్టెవాడ విజయ (45) తన సోదరుడు గాదె లింగస్వామి మోటారు సైకిల్ పై స్టేషన్ ఘనపూర్ మండలం ఛాగల్ గ్రామానికి వెళ్లి తిరిగి కోమల్లకు వస్తున్న క్రమంలో హన్మకొండ నుండి జనగామ వైపు వెళ్తున్న కారు అతి వేగంగా వచ్చి మోటారు సైకిల్ వెనుక భాగంను ఢీకొనడంతో మోటారు సైకిల్ వెనుక కూర్చున్న విజయ రోడ్డు పక్కన ఎగిరి పడడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమారులు కుమార్తెలు ఉన్నారు, కాగా బైక్ నడుపుతున్న లింగస్వామికి తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు.

# వైరా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు..

### వాల్ పోస్టర్లు ఆవిష్కరణ..

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 5/ వైరా ( అక్షరంన్యూస్)
వైరా సబ్ డివిజన్ పరిధిలో వైరా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు టీజీ ఎన్పీడీసీఎల్ కంపెనీ ఆదేశానుసారం సోమవారం వైరా సబ్ డివిజన్ స్థాయిలో వైరా పట్టణం లోని రైతు వేదిక ఎంపీడీవో దగ్గర వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి కిరణ్ కుమార్ అధ్యక్షతన భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వైరా డివిజన్ డిఈఈ బండి శ్రీనివాసరావు విద్యుత్ భద్రతా వారోత్సవాలప్రాముఖ్యతను విద్యుత్ సిబ్బందికి తగు సూచనలు సలహాలను తెలియజేస్తూ విద్యుత్ సరఫరాలో పాలు తలెత్తినప్పుడు, నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసేటప్పుడు,ఇతర విద్యుత్తు మరమ్మతులు నిర్వర్తిస్తున్నప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది శాఖ పరంగా సూచించిన అన్ని భద్రత ఉపకరణాలు కచ్చితంగా ఉపయోగించి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విధులు నిర్వహించవలసిందిగా కోరారు.అదేవిధంగా వినియోగదారులు విద్యుత్ వాడకంలో ప్రమాదాలకు గురి కాకుండా తగు జాగ్రత్తలు పాటించే విధంగా సూచనలు సలహాలను వైరా సబ్ డివిజన్ విద్యుత్ శాఖ సిబ్బందికి డిఈఈ బండి శ్రీనివాసరావు తెలియజేశారు.వైరా సబ్ డివిజన్ స్థాయిలో విద్యుత్ భద్రతా వారోత్సవాలు ఘనంగా నిర్వహించిన వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి కిరణ్ కుమార్ వైరా పట్టణ





విద్యుత్ శాఖ ఏఈ పచ్చిగళ్ళ సుందర్ కుమార్,, వైరా రూరల్ విద్యుత్ శాఖ ఏఈ వెంకట సాయి ,బోనకల్లు విద్యుత్ శాఖ ఏఈ మనోహర్, ఈ కార్యక్రమాని ఘనంగా నిర్వహించిన మూడు సెకన్ల విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ శాఖ సిబ్బందికి తగు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాని మూడు సెక్షన్ల పరిధిలోని విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# ధాన్యం కొనుగోలు కు అవసరమైన గన్ని సంచులు, లారీలు సకాలంలో సరఫరా చేయాలి

### తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా తహశీల్దార్ కి వినతి ..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 5/ వైరా (అక్షరంన్యూస్)
వైరా:- రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కు అవసరమైన గన్ని సంచులు లారీలు సకాలంలో సరఫరా చేయాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం వైరా తహశీల్దార్ కెవి శ్రీనివాసరావు కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన గన్ని సంచులు సకాలంలో అందించాలి అని, కటా వేసిన ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల నుంచి వెంటనే తరలించేందుకు ట్రాన్స్పోర్ట్ కి లారీలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.మిల్లర్లు కొనుగోలు కేంద్రాల్లో తిరిగి తమ కు నచ్చిన ధాన్యం, ఎక్కువ తరగు పేరుతో కట్టింగ్ కు అంగీకారం తెలిపిన రైతుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని



అన్నారు, మరోవైపు అకాల వర్షాలు తో ధాన్యం రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు, జిల్లా అధికారులు దృష్టి సారించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు సమస్యలు పరిష్కారం చేయాలి అని, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, గుమ్మా నరిసింహారావు, రాజేష్ , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'అవునుర్ లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు'





రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -05(అక్షరం న్యూస్ )
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకం గా ప్రారంభించిన "రైతు ముగింట్లో శాస్త్రవేత్తలు- అన్నదాతల అవగాహన కార్యక్రమం "ను ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు అధిక దిగుబడుల కొరకు చేపట్టాల్సిన అధునాతన వ్యవసాయ సాంకేతిక విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు క్షేత్రస్థాయిలో అవసరమయ్యే ఆరు అంశాలలో స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్య నిర్వహణ, పంట మార్పిడి, యూరియా యొక్క సరైన వినియోగం, వ్యవసాయంలో నీటి యాజమాన్యం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. సతీష్, డా. సంపత్, పోతుగల్ మార్కెట్ కమిటీ చేర్మెన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి దుర్గ రాజు,వ్యవసాయ విస్తరణ అధికారులు అనుష, సౌమ్య, నరేష్, అఖిల, విద్యా ర్థులు సతీశ్, సౌమ్య, ఆవునూరు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమంగా ఉంటున్నా పాకిస్తాన్ పౌరులందరనీ గుర్తించాలని తహసీల్దార్ కు వినతి పత్రం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మే-05(అక్షరం న్యూస్)
పహాల్గంలోని టెర్రరిస్టులు అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని భారత దేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ముస్తాబాద్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కు బీజేపీ శ్రేణులతో కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగడువు తేదీ ముగిసే వరకు పాకిస్థాన్? జాతీయులు ఉండకుండా చూడాలని కోరారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి ఇవ్వాలని, అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాధ నరేష్, బీ జె వై ఎం అధ్యక్షులు కుడుకల జనార్ధన్,మహిళ మోర్చఅధ్యక్షురాలు బుచ్చెళ్ళి మహేశ్వరి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు వరి వెంకటేష్, కిసాన్ ఉపాధ్యక్షుడు పొన్నాల సత్యం రెడ్డి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్, ఉపాధ్యక్షులు ఎదునురి గోపీ, కల్యాణ్ ,మహిళ సీనియర్ నాయకులు కామెటికారి పద్మ , గూడ బాల్ రెడ్డి , చికోటి మహేష్ చిగురు వెంకన్న,చిట్నేనీ శ్రీనివాస రావు, జిల్లెళ్ల మల్లేశం, కరెడ్ల రమేష్ రెడ్డి,కోల కృష్ణా ,కార్తీక్, కాసాడి రమేష్ , బూత్ అధ్యక్షులు, చిర్రం మహేష్, కదిరే తిరుపతి,కటకం మహేష్, కాసారపు రవి, స్వామి,లింగారెడ్డి ,భగత్ పటేల్, స్వామి, శ్రీకర్, పల్లే తిరుపతి,రాగం చంద్రశేఖర్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ముస్తాబాద్ లో హిందూ ఏక్తా యాత్ర గోడ ప్రతి ఆవిష్కరణ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -05(అక్షరం న్యూస్ )
ఏటా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో ఈ నెల 22వ తేదిన నిర్వహించే హిందూ ఏక్తా యాత్రా కు సంబందించిన గోడ ప్రతిని ముస్తాబాద్ మండల కేంద్రం లో స్థానిక వివేకానంద విగ్రహం వద్ద బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణుల తో కలసి గోడ ప్రతిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కులాల, ప్రజా, ఆధ్యాత్మిక సంఘాల నాయకులు, హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొనగలరని హిందూ ఏక్తా యాత్రా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. రాజకీయాల కతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు
ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాధ నరేష్ బీ జె వై ఎం అధ్యక్షులు కుడుకల జనార్ధన్,మహిళ మోర్చఅధ్యక్షురాలు బుచ్చెళ్ళి మహేశ్వరి,కమిటీగారి పద్మ, కిసాన్ మోర్చ అధ్యక్షుడు వరి వెంకటేష్, కిసాన్ ఉపాధ్యక్షుడు పొన్నాల సత్యం రెడ్డి, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్,ఓబీసీ మోర్చ అధ్యక్షుడు చిగురు వెంకన్న బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎదునురి గోపీ, కల్యాణ్ గూడ బాల్ రెడ్డి , చికోటి మహేష్ ,చిట్నేనీ శ్రీనివాస రావు, జిల్లెళ్ల మల్లేశం, కరెడ్ల రమేష్ రెడ్డి,కోల కృష్ణా ,కార్తీక్, కాసాడి రమేష్ , బూత్ అధ్యక్షులు, చిర్రం మహేష్, కదిరే తిరుపతి,కటకం మహేష్, కాసారపు రవి, స్వామి,లింగారెడ్డి ,భగత్ పటేల్, స్వామి, శ్రీకర్, పల్లే తిరుపతి,రాగం చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నానితో నటించడానికి నో చెప్పిన రష్మిక



హీరోల కెరీర్ విషయంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. దానికి బిగ్ ఎగ్జాంపుల్ హీరో నాని.. ముందు అసిస్టెంట్ డైరెక్టర్ గా వర్క్ చేసి 'అష్టాచమ్మా' సినిమాతో తెలుగు ఇండస్ట్రీ లో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కానీ నాని హీరోగా ట్రై చేస్తున్నా సమయంలో చాలా అవమానాలు ఎదుర్కొన్నారట . నువ్వు ఇండస్ట్రీలోకి సెట్ కావు.. నీ ఫేస్ కి అంత సీన్ లేదు ..ఇలా రకరకాలుగా మాట్లాడారట. అంతేకాదు నాని ఇండస్ట్రీలో హీరోగా సెటిల్ అయ్యి, హిట్స్ కొట్టిన తర్వాత కూడా చాలామంది హీరోయిన్లు ఆయన తో నటించాడిని నిరాకరించారట. ఇక ఓ హీరోయిన్ అయితే నానికి ఏకంగా మూడు సార్లు రిజెక్ట్ చేసిందట.

ఇంతకి ఆ హీరోయిన్ మరెవరో కాదు..రష్మిక మందన్నా. హా.. నేషనల్ క్రష్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రష్మిక నాని తో మూడుసార్లు సినిమా చేసే అవకాశం దక్కించుకుందట. కానీ మూడు సార్లు ఆమె ఆ సినిమా రిజెక్ట్ చేసిందట. ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు కానీ, సోషల్ మీడియాలో ఈ న్యూస్ బాగా వైరల్ అవుతోంది. ఇప్పుడు కనుక చూసుకుంటే నాని రష్మికకు మించిన స్థాయిలోనే క్రేజీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు. రీసెంట్‌గా 'హిట్ 3' మూవీతో నాని పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోతుంది. ఇది అందరికి సాధ్యం కాదు. కానీ నాని తన ట్యాలెంట్ తో సాదించుకున్నాడు. ఇప్పుడు నాని తో మూవీ అంటే ఏ హీరోయిన్ రిజెక్ట్ చేసే ఛాన్స్ కూడా లేదు.

# శుభం ఓ మంచి మూవీ...ఆదరించండి

**నటి సమంత ప్రేక్షకులకు విజ్ఞప్తి**




టాలీవుడ్ స్టార్ హీరో యిన్ సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి 'శుభం' చిత్రాన్ని నిర్మించిన సంగతి తెలిసి ందే. ఇందులో సామ్ అతిథి పాత్ర కూడా పోషించారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ మూవీలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పెరి, శ్రియ కొణతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండే పూడి, వంశీధర్ గౌడ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇక మే 9న విడుదల కానున్న ఈ మూవీ ప్రమోషన్స్ కూడా జోరుగా చేస్తున్నారు. తన హోమ్ బ్యానర్ నుంచి రాబోతున్న ఫస్ట్ మూవీ కావడంతో సమం త కూడా చాలా యాక్టివ్‌గా ప్రమోషనల్ కార్యక్రమాలలో పాల్గొంటు-న్నారు. ఇక రీసెంట్ గా ఈ మూవీకి సంబంధించి వైజాగ్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. సమంతతో సహా సినిమాలో నటించిన నటీనటులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భం గా సామ్ మాట్లాడుతూ.. వైజాగ్ లో ఈవెంట్స్ జరుపుకున్న తన సినిమాలు అన్నీ గుర్తు చేసుకుంది. ఇక్కడ ఈవెంట్ చేసిన ప్రతి సినిమా మంచి విజయం సాధించాయి, 'శుభం' చిత్రాన్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నట్లు చెప్పుకొచ్చింది. మూవీ చూశాక అందరు కూడా చిరు నవ్వుతోనే బయటకు వస్తారని పేర్కొన్నారు. అలాగే దాదాపు ఈ మూవీలో చాలా వరకు కొత్త వారినే తీసుకున్నా రు. దీంతో ప్రతి ఒక్క ఈ మూవీ గురించి వారి అనుభూతిని పంచుకు న్నారు. ఈ సందర్భంగా హీరో హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ.. ' రాజ్ అండ్ డీకే కారణంగానే ఈ సినిమాలో నటించే అవకాశం దక్కింది. స్టోరీ చెప్పినప్పుడే పడి పడి నవ్వుకున్నాను, హారర్ కామెడీని ఇలా కూడా తియ్యొచ్చా అనుకున్నాను. అండ్ సమంత మామ్ ఐ లవ్ యూ.. మీరు బాగా సపోర్ట్ చేశారు' అని చెప్పగా.. సామ్ నవ్వేసిం ది. ప్రజంట్ ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# హరిహర వీరమల్లు షూటింగ్ బిజీలో పవన్ కళ్యాణ్




'హరి హర వీరమల్లు'ను ముగించేందుకు కథానాయకుడు పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. ఆయన -టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రం ఇప్పటికే ముగింపు దశకు చేరుకోగా.. ఆఖరి షెడ్యూల్ కోసం పవన్ ఆదివారం సెట్లోకి అడుగు పెట్టారు. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా సిద్ధం చేసిన సెట్లో దర్శకుడు జ్యోతికృష్ణ నేతృత్వంలో రెండు రోజుల పాటు- ఈ చిత్రీకరణ కొనసాగనుంది. దీనిలో భాగంగా పవన్‌పై కీలక సన్నివేశాలు చిత్రీకరించి.. 6వ తేదీతో సినిమాకి గుమ్మడికాయ కొట్టనున్నారు. ఆ వెంటనే చిత్రబృందం కొత్త విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనుంది. 17వ శతాబ్దం నాటి మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో జరిగే ఆసక్తికర కథాంశంతో రూపొందుతున్న చిత్రమిది. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1- స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. ఇందులో నిధి అగర్వాల్ (కథ ఆగశసూశ) కథానాయికగా నటిస్తుండగా.. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వీఎస్. నిర్మాత: ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ.ఎం.రత్నం.




# బన్నీ-అట్లీ సినిమాపై పెరుగుతున్న అంచనాలు



పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు హీరోలు తీస్తున్న సినిమాలు చిత్రసీమను షేక్ చేస్తున్నాయి. హాలీవుడ్ లెవెల్ యాక్షన్ హంగులు ఉన్న భారీ సెట్టింగ్స్, ఇలా ఎన్నెన్నో సినిమాలు ఇండియన్ సినిమా దగ్గర నుంచి వస్తున్నాయి. ఇక అలా ఇండియన్ సినిమా నుంచి రీసెంట్‌గా ఇంటర్నేషనల్ లెవెల్లో అనౌన్స్ అయిన సినిమా ఏదైనా ఉంది అంటే.. అది ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, అట్లీ కాంబినేషన్‌లో వస్తున్న మూవీ అని చెప్పవచ్చు. కాగా ఈ చిత్రం అనౌన్స్ చేసినపుడే అందులో విజువల్స్ చూసి హాలీవుడ్ లెవల్లో ప్లాన్ చేస్తున్నట్టు- అర్థం అవుతుంది. అయితే ఈ మూవీలో బన్ని మొత్తం మూడు పాత్రలు పోషించనున్నాని తెలుస్తోంది. ఇందుకోసం చాలా కసరత్తులు చేస్తున్నాడట. ఇక ఈ సినిమాతో విజువల్ ఎఫెక్ట్స్ పరంగా ఆడియెన్స్‌ని ఖచ్చితంగా మరో లోకం లోకి తీసుకెళ్ళడానికి బన్నీ ఇంకా అట్లీ- ఇద్దరు గట్టిగా ప్లాన్ చేస్తున్నారట. ఇదిలా ఉంటే ఈ రెంజ్ మూవీ కోసం యాక్టర్స్‌ని ఎంచుకోవడం ఒక్కింత కష్టం అనే చెప్పాలి. ఎందుకంటే ప్రతి ఒక్క పాత్ర చాలా ముఖ్యం. అందుకే ఇప్పటిక వరకు ఈ మూవీలో నటనటు-ల గురించి ఎలాంటి అప్ డేట్‌లు రావడంలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ రోల్‌ను డిజైన్ చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ పాత్రలో ఓ బాలీవుడ్ హీరోని తీసుకునే ఆలోచనలో మూవీ టీ-ం ఉన్నట్లు- సమాచారం. మరి ఆ హీరో ఎవరు అనేది చూడాలి. ప్రజంట్ టాలీవుడ్ బారీ చిత్రాల్లో ఒక్కరైనా బాలీవుడ్ యాక్టర్స్ కచ్చితంగా ఉంటున్నారు. మరి ఈ మూవీలో ఎవరు రాబోతున్నారు చూడాలి.

# అబ్బబ్బ.. బాలయ్య ఏం ప్లాన్ చేశాడు! బాక్సులు బద్దలే



తెలుగునాట మరోసారి ఆసక్తికరమైన కాంబినేషన్ తెరమీదకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. బాలకృష్ణ క్రిష్ జాగర్లమూడి కలయికలో ముచ్చటగా మూడో చిత్రం రూపుదిద్దుకోనుంది. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో గౌతమి పుత్రశాతకర్ణి, ఎన్టీఆర్ కథానాయకుడు చిత్రాలు రాగా ఇప్పుడుమరోమారు కలిసి ఓ చిత్రం చేసేందుకు సిద్ధమయ్యారు. అంతేకాదు ఈ సినిమాతోనే బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ ను కూడా తెరంగేట్రం చేయించనున్నట్లు తెలుస్తోంది. పైగా ఈ సినిమాను బాహుబలి సినిమాను నిర్మించిన అర్కా మీడియా నిర్మించనున్నట్లు సమాచారం.

ఇదిలాఉంటే.. హనుమాన్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాన్ని అందించిన ప్రశాంత్ వర్మ మోక్షజ్ఞ ఎంట్రీ ఉండాల్సి ఉండగా షూటింగ్ మొదలు కావాల్సిన ఓ రోజు ముందు ఆది రద్దు కావడం కాస్త చర్చ నీయాంశం కూడా అయింది. ఆ తర్వాత మళ్లీ కొత్త తేదీలు ప్రకటిస్తామని తెలిపినప్పటికి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు. తీరా ఇన్నాళ్లకు మోక్షు ఆరంగేట్రం సినిమాపై అప్‌డేట్ రావడంతో నందమూరి అభిమానుల ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. అయితే ఈ సినిమా బాలయ్య ముందు నుంచి అనుకుంటున్న ఆదిత్య999 కథనా లేక వేరే కొత్త కథేదైనా ఉంటుందని తెలియాల్సి ఉంది.

మరోవైపు క్రిష్ ఇప్పుడు అనుష్క షెట్టితో ఘాటీ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండగా బాలకృష్ణ బోయపాటితో అఖండ2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ మూవీ అనంతరం బాలయ్య గోపీచంద్ మలినేని దర్శకత్వంలో చేయనున్న చిత్రం జూన్‌లో ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో నవంబర్, డిసెంబర్‌లలో ఎప్పుడైనా ఈ చిత్రం పట్టాలెక్కనుంది. ఈ సినిమా షూటింగ్ మొదలైతే ఇక బాలయ్య, నందమూరి అభిమానులను అదుపు చేయడం, సినిమాపై ఏర్పడే బజ్ ఓ రేంజ్‌లో ఉండడం ఖాయం. చూడాలి భవిష్యత్‌లో ఇంకా ఎలాంటి అప్‌డేట్స్ వస్తాయో.

# ఊరమాస్ లుక్‌లో సుహాస్



నటుడు సుహాస్ ఈ నడుమ మంచి కంటెంట్ ఉన్న సినిమాలను ఎంచుకుంటున్నాడు. తాజాగా ఆయన నటిస్తున్న మూవీ మండాడి. కోలీవుడ్ నటుడు సూరితో కలిసి ఈ సినిమా చేస్తున్నాడు. తమిళ డైరెక్టర్ మతిమారన్ ఈ మూవీని తెరకెక్కిస్తున్నాడు. తాజాగా మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో సుహాస్ ఊరమాస్ లుక్ లో వైల్డ్ గా కనిపిస్తున్నాడు. గడ్డం, పొడవాటి జుట్టు-తో రగ్డ్ లుక్ లో ఉన్నాడు. పైగా టీ-షర్టు, లుంగీలో కనిపిస్తున్నాడు. ఇది విలేజ్ స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్నట్టు- తెలుస్తోంది. టీ-షర్టు మీద టీ- సునామీ రైడర్స్ అని రాసి ఉంది. ఇదేదో కబడ్డీ ఆట నేపథ్యంలో సాగుతున్నట్టు- ఉంది. ఇంకో పోస్టర్ లో సూరి, సుహాస్ సముద్రంపై పడవల్లో సీరియస్ లుక్ లో కనిపిస్తున్నారు. ఈ రెండు లుక్స్ ఇప్పుడు చర్చనీయాంశం అవుతున్నాయి. సుహాస్ ఇలాంటి సీరియస్ లుక్ లో ఇప్పటి వరకు కనిపించలేదు. ఇంత రగ్డ్ లుక్ తో కనిపిస్తుండటంతో ఈ మూవీపై ఒక్కసారిగా హైప్ పెరుగుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి టాలీవుడ్ లో పెద్దగా తెలియదు. కానీ ఈ ఒక్క పోస్టర్ తోనే టాలీవుడ్ అ-టె-న్షన్ మొత్తం తనవైపు మళ్లించుకున్నాడు సుహాస్. మంచి కథలు ఎంచుకునే ఈ హీరో.. ఈ మండాడిలో ఇంకెలా ఉంటాడో అని అంతా వెయిట్ చేస్తున్నారు.

# ప్రతి మ్యాచ్ గెలిస్తేనే సన్ రైజర్స్‌కు ప్లే ఆఫ్ అశలు సజీవం

సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగే 2025 సీజన్‌లో మ్యాచ్ 55లో ఢిల్లీ క్యాపిటల్స్ తో తలపడేందుకు రెడీగా ఉంది. సన్‌రైజర్స్ 10 మ్యాచ్‌లలో కేవలం మూడు మాత్రమే గెలవడతో ప్లే ఆఫ్‌నకు అర్హత సాధించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే ఇకనుంచి ప్రతి మ్యాచ్ లోనూ విజయం సాధిస్తే నాలుగో స్థానం దొరుకుతుందా అని ఫాన్స్ ఆశగా చూస్తున్నారు. ఒక్క మ్యాచ్ ఓడినా, సన్‌రైజర్స్ ఇంటి బాట పట్టాల్సిందే.అహ్మదాబాద్‌లో జరిగిన అధిక స్కోర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో సన్ రైజర్స్ ఓటమి పాలైంది. పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని జట్టు ఈ సీజన్‌లో తీవ్ర నిరాశ పరిచారు. టాప్ ఆర్డర్ నిలకడలేమి.. మిడిలార్డర్ లో క్లాసెన్, అప్పుడప్పుడు అనికేత్ వర్మ మాత్రమే పరవాలేదనిపిస్తున్నారు. ప్లే ఆఫ్ ఆశలు సన్నగిల్లగా.. ఈ మ్యాచ్ లో కచ్చితంగా నెగ్గాలి. లేకపోతే ఇతర జట్ల ప్లే ఆఫ్ ఆశలు దెబ్బతీయడం తప్పా ఏం ఉండదు. సీజన్ సెకండాఫ్ లో డీసీ ఇబ్బందులు పడుతోంది. చివరి ఆరు మ్యాచ్‌లలో నాలుగు ఓడిపోయింది. టోర్నమెంట్ లో



నెక్స్ట్ స్టేజీకి వెళ్లాలంటే ఈ మ్యాచ్ లు కీలకం. ప్లేఆఫ్ పోటీ తీవ్రతరం అవుతున్నందున, అక్షర్ పటేల్ జట్టు మళ్లీ గాడిన పడాలని చూస్తోంది. ఈ రెండు జట్లు ఈ సీజన్ ప్రారంభంలో మ్యాచ్ లో క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొ సాధించింది.

# కొనసాగుతున్న పంత్ వైఫల్యాల బాట

లక్నో సూపర్ జెయింట్స్ పరాజయాల పరంపరం కొనసాగుతోంది. వరుసగా మూడు మ్యాచ్ ల్లో ఓడిపోయి, పరాజయాల హ్యాట్రిక్ నమోదు చేసింది. ఆదివారం డబుల్ హెడర్ లో భాగంగా పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో 37 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. అయితే ఈ మ్యాచ్ లో జట్టు కెప్టెన్ రిషభ్ పంత్ అంచనాలకు తగినట్లుగా రాణించలేకపోయాడు. 237 పరుగుల టార్గెట్ ఛేదించేందుకు బరిలోకి దిగిన లక్నోకు శుభారంభం దక్కలేదు. 71 పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. ముఖ్యంగా భారీ ఛేదనలో లక్నోను ఆదుకోవడంలో పంత్ విఫలమయ్యాడు. కేవలం 17 పరుగులు మాత్రమే చేసి విఫలమయ్యాడు. అతను ఔటైన విధానంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాధ్యతారాహిత్యంగా ఆడి, వికెట్ పారేసుకున్నాడు. ఈ సందర్భంగా జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా హావభావాలపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దీనిపై తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లతో హోరెత్తిస్తున్నారు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ కు నాయకత్వం వహించిన పంత్.. ఈ ఏడాది నుంచి లక్నోకు సారథ్యం వహిస్తున్నాడు. రూ.27 కోట్ల భారీ ధరకు అతడిని కొనుగోలు చేసిన లక్నో యాజమాన్యం.. పంత్ ఆటతీరుపై నిరాశ జనకంగా ఉంది. ఈ సీజన్ లో 11 మ్యాచ్ లాడిన పంత్.. 10 ఇన్నింగ్స్ ల్లో బరిలోకి దిగాడు. ఇందులో కేవలం 128 పరుగులు చేసి నిరాశ పర్చాడు. చెన్నై సూపర్ కింగ్స్ పై మాత్రం 63 పరుగులతో రాణించాడు. ఈ సీజన్ లో కేవలం 12 సగటు, వందలోపు స్ట్రైక్ రేట్ తో నిరాశపర్చాడు. కీలకమైన పంజాబ్ తో మ్యాచ్ లోనూ విఫలమయ్యాడు. ధర్మశాలలో పంజాబ్ తో జరిగిన మ్యాచ్ లో లక్నో అన్ని రంగాల్లో విఫలమైంది. ఫస్ట్ బౌలర్లు తేలిపోవడంతో 236 పరుగులను లక్నో సమర్పించుకుంది. సరైన లైన్ అండ్ లెంగ్త్ లేకపోవడంతోపాటు గాడి తప్పిన బౌలింగ్ ను పంజాబ్ బ్యాటర్లు పండుగ చేసుకున్నారు. ఇక బ్యాటింగ్ లో టాపార్డర్ ఘోరంగా విఫలమవడం జట్టు అవకాశాలను దెబ్బ తీసింది. పంత్ కూడా నిర్లక్ష్యంగా ఆడటంతో జట్టుకు ఓటమి తప్పలేదు. ఇక పేలవమైన ఫీల్డింగ్ తో పలు క్యాచ్ లను జారవిడవడం కూడా లక్నోకు శాపంగా మారింది. ఇక ఈ సీజన్ లో మిగిలిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిస్తే తప్ప, లక్నో ప్లే ఆఫ్స్ కు చేరుకునే అవకాశం లేదు. తన చివరి మూడు మ్యాచ్ లను ఆర్సీబీ, జీటీ, సన్ రైజర్స్ హైదరాబాద్ లతో లక్నో ఆడనుంది. ప్రస్తుతం 10 పాయింట్లతో లక్నో సూపర్ జెయింట్స్ ఏడో స్థానంలో ఉంది. ..

# రామయణ మూవీపై సిఎం ఫడ్ణవీస్ ప్రశంసలు



బాలీవుడ్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'రామాయణ' సినిమాపై మహారాష్ట్ర సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ ప్రశంసలు కురిపించారు. ఇది ప్రపంచంలోనే అత్యంత గొప్పది గా నిలిచే చిత్రమని కొనియాడారు. నిర్మాత నమిత్ మల్హోత్రాతో కలిసి ఓ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి నితేశ్ తివారీ దర్శకుడు. బీటౌన్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్‌ను వేవ్స్ సమ్మిట్‌లో ప్రదర్శించారు. ఈ సినిమా గురించి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడనవీస్ మాట్లాడుతూ.. 'భారత్‌లో ఎన్నో గొప్ప కథలు తెరకెక్కాయి. మన కళ, నాటక రంగం, సంగీతం చాలా పురాతనమైనవి. వీటికి తాజాగా కొత్త టెక్నాలజీని జోడించాలని అనుకుంటున్నాం. రామాయణ విషయంలో ఇదే జరుగుతోంది. నేను ప్రధానితో కలిసి ఈ సినిమాకు సంబంధించిన సెట్స్‌ను సందర్శించాను. దాని క్వాలిటీ చూసి ఆశ్చర్యపోయాను. కొత్త తరానికి మనం కథలు చెప్పడానికి ఇదే సరైన మార్గం. మీరు తీస్తోన్న సినిమా ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉంటుందని నేను నమ్ముతున్నానని అన్నారు. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. సీతగా సాయి పల్లవి, రావణుడిగా



యశ్ కనిపించనున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, కెకేయిగా లారా దత్తా, శూర్పణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. రెండు పార్టులుగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో పార్ట్ విడుదల కానుంది.

# బుమ్రా వైస్ కెప్టెన్సీ బాధ్యతల తొలగింపు!

ఐపీఎల్ తర్వాత టీమ్‌ఇండియా జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య జట్టుతో భారత్ ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్ ఆడనుంది. జూన్ 20- ఆగస్టు 04 వరకు పర్యటన సాగనుంది. అయితే ప్రస్తుతం టీమ్‌ఇండియా టెస్టు జట్టుకు సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్?గా వ్యవహరిస్తుండగా, స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. అయితే ఈ టెస్టు సిరీస్?కు బుమ్రాను వైస్ కెప్టెన్? హోదా నుంది తప్పించే ఛాన్స్ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. గత కొంతకాలంగా బుమ్రా గాయాల బారిన పడుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఫిట్?నెస్ పరంగా వరుసగా ఐదు టెస్టు మ్యాచ్?ల్లో బుమ్రా ఆడడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుమ్రా రెండు లేదా మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన టెస్టులకు బుమ్రా బెంచ్?కే పరిమితం కావొచ్చు. అందుకే సిరీస్ మధ్యలో వైదొలిగే ప్లేయర్?కు కాకుండా అన్ని మ్యాచ్?లు ఆడగలిగే మరో ప్లేయర్?కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్?మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ అంశాన్ని పరిశీస్తున్నాడట. తాత్కాలికంగా కాకుండా సుదీర్ఘ కాలం జట్టుకో కొనసాగే ప్లేయర్?నే వైస్?గా ఎంపిక



చేయాలని భావిస్తున్నాడని టాక్. ఈ క్రమంలో యంగ్ ప్లేయర్ శుభ్?మన్ గిల్?కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 'బుమ్రా ఐదు టెస్టులు ఆడే ఛాన్స్? లేదు. అందుకే ఆయా మ్యాచ్‌లకు ఒక్కొక్క ప్లేయర్?ను వైస్?గా నియమించడం కుదరదు. అందుకే ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్?కే వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇవ్వాలని అనుకుంటున్నాం' అని బీసీసీఐ మెంబర్ ఒకరు పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా మూడు టెస్టులకు కెప్టెన్?గా వ్యవహరించాడు. 2022లో తొలిసారి ఇంగ్లాండ్?పై టెస్టు మ్యాచ్?లో జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్?లో టీమ్‌ఇండియా ఓడింది. ఇక గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో తొలి, ఐదో మ్యాచ్?కు కెప్టెన్సీ చేశాడు. ఇందులో ఫస్ట్ టెస్టులో నెగ్గగా, ఐదో మ్యాచ్?లో భారత్ ఓడింది.

# వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో భారత్ అగ్రస్థానం

**టెస్టుల్లో ఆసీస్ దే పై చేయి!**

**ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు**

అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌పై 13 పాయింట్ల ఆధిక్యం. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి. ఇక వన్డేల్లో భారత్ 124 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104 పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టీ20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరెవ నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్స్ చూస్తే, భారత్ తన పరాక్రమాన్ని పరిపూర్ణంగా ప్రదర్శించడమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని ఫార్మాట్లలో ప్రభావాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది.ఈ ర్యాంకింగ్స్ భారత్‌కు విశ్వాసాన్ని అందించడమే కాక, రాబోయే టోర్నమెంట్లకు సన్నద్ధమవ్వడానికి మోటివేషన్‌ను కూడా ఇస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలకు ముందు, భారత్ అన్ని ఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌ను కొనసాగించడమే కాక, యువతరం ఆటగాళ్లను బలోపేతం చేయడంపై కూడా దృష్టి పెట్టనుంది. బీసీసీఐ వ్యూహాత్మకంగా స్క్వాడ్‌ను రొటేట్ చేస్తూ, అనుభవం, యువ శక్తికి సమతౌల్యాన్ని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతోంది. ఇదే ధోరణిలో కొనసాగితే, భారత్ అంతర్జాతీయ క్రికెట్‌లో గల గ్లోబల్ డామినెన్స్‌ను మరింత పటిష్టం చేసే అవకాశముంది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609